సబ్‌ప్లాన్‌లో కేటాయించిన నిధులు ఖర్చు కాకుండా ఉంటే వాటిని క్యారీఫార్వర్డ్ చేయాల్సిన అవసరమున్నది. ఎందుకంటే కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఆ చట్టాన్ని ఇంకా అడాప్ట్ చేసుకోలేదు. సబ్‌ప్లాన్‌లో నిధుల కేటాయింపులు బాగుంటున్నాయి. కానీ ఖర్చు విషయానికొచ్చేసరికి వాటిని డైవర్ట్ చేయకుండా పూర్తిస్థాయిలో ఖర్చు చేసే విధంగా ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలని మీద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: Now, reply by Hon'ble Chief Minister.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లుకు సంబంధించి గౌరవ ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు, చింతల రాంచంద్రారెడ్డి గారు, శ్రీమతి గొంగిడి సునీత గారు, శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు, శ్రీ రేవంత్‌రెడ్డి గారు, శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు, శ్రీ సున్నం రాజయ్య గారు, శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ గారు చర్చలో పాల్గొన్నందుకు వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మొత్తం మీద బడ్జెట్ ప్రవేశపెట్టబడి బడ్జెట్‌కు ఆర్థిక మంత్రిగారు చాలా విపులంగా సమాధానం ఇచ్చిన తరువాత ఆ తదనంతరం 40 పద్దుల మీద శని, ఆదివారాలు కూడా సిట్టింగ్స్ పెట్టుకొని సమగ్రమైన చర్చ జరిగిన తరువాత చాలా గొప్ప సూచనలు, సలహాలు వస్తాయని ఆశించాం. కానీ వివిధ సందర్భాలలో ఆర్థికశాఖ మంత్రిగారు ఇచ్చిన రిప్లై, నేను వివిధ సందర్భాలలో రిప్లై ఇచ్చిన అంశాలే మళ్లీ దొర్లాయి. అదే డబుల్ బెడ్‌రూం, అదే మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్లు, అదే అప్పులు వంటి అంశాలే పునరావృతం అయ్యాయి. చర్వితచరణం అయింది తప్ప కొత్తగా ప్రస్ఫుటంగా ఏ ఒక్క అంశం మీద గొప్పగా చర్చ జరిగినట్లు నాకైతే తోచలేదు.

బడ్జెట్ ఎస్టిమేట్స్, రివైజ్డ్ ఎస్టిమేట్స్, అప్రాప్రియేషన్‌లు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మన దేశంలో ఉండే అన్ని రాష్ట్రాలతోబాటు ఈ వ్యవస్థను కలిగి ఉన్న అన్ని దేశాలలో కూడా ఈ ప్రక్రియ జరుగుతుంటుంది. వీటిలో ఉన్న ఫిగర్ల ప్రకారం బడ్జెట్‌ను అనుకున్నంతగా ఖర్చు చేశారా లేదా అనే మీమాంస ఎప్పుడూ ఉంటుంది. గత 40 సంవత్సరాలలో ఇంచుమించుగా 25 సంవత్సరాలు నేను శాసనసభలో ఉన్నాను. 10 సంవత్సరాలు పార్లమెంటులో కూడా ఉన్నాను.

5.20 సా. ఇదే రిపీటెడ్ డిస్కషన్. దీనిని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. డైమెన్షన్స్, సిట్యుయేషన్స్ మారుతున్నప్పుడు ఫిగర్స్, సందర్భాలు కూడా మారుతుంటాయి. జానారెడ్డి గారు మాట్లాడిన బడ్జెట్ విషయాలనే మరల మిత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. ఇంత పెట్టారు, ఇంత ఖర్చు కాలేదు అన్నారు. ఇండియాలో అది ఎప్పుడు, ఎక్కడ కూడా ఖర్చు కాదు. 2014-15 వ సంవత్సరంలో మాట్లాడినప్పుడు కూడా చెప్పాను. 2014-15వ సంవత్సరం ఒక గందరగోళ సంవత్సరం. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన పరిస్థితి. తదనంతరం, తెలంగాణ బిల్లు పాస్ కావడం, రాష్ట్రపతి పరిపాలన, జూన్ సెకండ్ నాడు రాష్ట్ర ఆవిర్భావం కావడం. అప్పటికే రెండు నెలలు ఖర్చు జరిగింది. ఆ రెండు నెలల ఖర్చులో గందరగోళం జరిగింది. జరిగిపోయిన దానిలో ఎవరిని విమర్శించిన, ఎవరిని అన్నా కూడా లాభం లేదు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పారు. ఆ ఉన్న టైమ్‌లో కూడా, ప్రభుత్వం వచ్చిన తరువాత 10 నెలల సమయం ఉంటే, రాక ముందు ఉన్న రెండు నెలల సమయంలో ఆంధ్ర ప్రాంత బిల్లులు ఇవ్వడం, తెలంగాణకి బిల్లులు పెండింగ్ పెట్టడమనే గజిబిజి జరిగింది. గవర్నర్ గారు, రాష్ట్రపతి పాలనలో ఎవరము ఏమీ చేయగల్గింది కాదు. నా దగ్గరికి మన తెలంగాణ ఐఏఎస్ అధికారులు వచ్చి చాలా గందరగోళం జరుగుతోందని ఒక సందర్భంలో చెబితే, నేను లెజిస్లేచర్ పార్టీ లీడర్‌గా ఎన్నుకోబడ్డాను, కానీ, ఓత్ తీసుకోలేదు. అయినప్పటికీ, గవర్నరు గారికి ఫోన్ చేసి, గవర్నరు గారూ 'మీ సెక్రటేరియట్‌లో, మీ దగ్గర ఒక తెలంగాణ అధికారి కూడా లేరు, కచ్చితంగా ఒకరిని పెట్టుకోవాలనీ, అలా పెట్టుకోకుండా లెక్కలు సరిచేస్తే మంచిది కాదని రిక్వెస్ట్ చేస్తే, ఇప్పుడు మన ఆర్థిక శాఖ కార్యదర్శిగా ఉన్న రామ కృష్ణా రావు గారు, మొన్ననే పదవి విరమణ చేసి ఇప్పుడు ఎలక్షన్ కమిషనర్‌గా ఉన్నటువంటి నాగిరెడ్డి గార్లను నియమించడం జరిగింది. అప్పుడు అన్ని చర్చలు జరిగాయి. వాటిని చెప్పి కూడా ఇప్పుడు లాభం లేదు. ఆ తదనంతరం, ఆ రోజు నేను సభలో చాలా స్పష్టంగా చెప్పాను. గతంలో రాష్ట్రంగా లేమని, కొత్తగా ఏర్పడ్డామని, కాబట్టి ప్రాతిపదిక లేదు, నిర్ణయం చేయలేము, కేవలం అంచనా వేయగల్గుతాము. ప్రొ.జి.ఆర్. నాగిరెడ్డి గారు కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ వాస్తవ్యులు, మనకు అందుబాటులో ఉన్న గొప్ప ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్, ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియాకు అడ్వైజర్‌గా పనిచేశారు. వారు, ఇంకా ఇతర ఎకానామిస్టులు, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో సెక్రటరీగా పనిచేసినటువంటి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎ.కె.గోయల్ గారు, తదితర మిత్రులందరూ కూర్చొని, ఎకానమిస్టులతో మాట్లాడి, జిల్లాల వారి లెక్కలు తీసుకొని ఒక ప్రాతిపదిక చేసి పెట్టిన బడ్జెట్ అది. ఒక మార్చి నుంచి ఇంకోమార్చి వరకు ప్రయాణం సాగితే తప్ప, అక్యురేట్‌గా లెక్కలు రావు, ఆ తదనంతరం మనం రిఫైన్డ్‌మేలో ఉంటామని, సభలో, ఆ తదనంతరం

కూడా నేను చెప్పాను. I am on record also. తెలంగాణ కొత్తగా ఏర్పడిన, ఒడిదుడుకులు కల రాష్ట్రం. ఏడు మాసాల వరకు ఐఏఎస్ అధికారులు రాని రాష్ట్రం. గతంలో అనుభవం లేనప్పటి రాష్ట్రం అయినప్పటికీ, గత పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో, above that నా దగ్గర కేంద్ర ప్రభుత్వం యొక్క 2011-12, 2012-13, 2013-14, 2014-15 ఈ 4 సంవత్సరాల స్టాటిస్టిక్స్ ఉన్నాయి. సంవత్సరాలు. కేంద్ర ప్రభుత్వం highly settled government, పార్టీ మారినా, ఎవరు మారినా దాదాపు 66 సంవత్సరాల నుంచి నడుస్తున్న ప్రభుత్వం, వారి వెయిటెడ్ ఏవరేజ్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్ చూస్తే 83.23కు రీచ్ అయ్యారు. వారు ప్రతిపాదించిన ప్రణాళిక పద్దులో, 83.23 శాతానికి వారు చేరుకున్నారు. మన రాష్ట్రంలో గత 10 సంవత్సరాల నుండి ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలో, ఉంది కాబట్టి చెబుతున్నాను. I am not trying to blame anybody. వెయిటెడ్ ఏవరేజీ తీసుకుంటే, 10 సంవత్సరాలకు తీసుకున్న ప్లాన్ ఎక్స్‌పెండీచర్ లో 79.52 కు రీచ్ కాగలిగారు. ఇవి తప్పులు చెప్పడానికి వీల్లేదు. I am also putting it on record. గత పది సంవత్సరాల కాలంలో ప్రణాళిక బడ్జెట్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వారు పెట్టిన దాంట్లో వారు రీచ్ కాగల్గింది 79.52 శాతం మాత్రమే. 2015-16 వ సంవత్సరంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి నిర్దిష్ట ప్రాతిపదిక లేకపోయినా, పెట్టిన బడ్జెట్‌లో, ప్రణాళిక పద్దు వ్యయం 80.33. ఇది లెక్కలో ఉన్నది. I am putting it straight on record. Anybody can question regarding this. ఈ విధంగా ఉంటుంది. ప్రజలలో చాలా వ్యతిరేకత ఉన్నదని, అసంతృప్తిగా ఉన్నారని, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. నేను వారితో పూర్తిగా విభేదిస్తున్నాను. ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారా, అనుకూలంగా ఉన్నారనే దానికి ఎన్నికలే గీటురాయి. ఈ మధ్య తెలంగాణ తూర్పు, పడమర, దక్షిణ దిశలో ఎన్నికలుజరిగాయి, సెంట్రల్ హైదరాబాద్‌లో ఎన్నికలు జరిగాయి. అంతటా కూడా ఏకపక్షంగా, అధికారపక్షాన్ని, అధికార పక్షం నడుపుతున్న ప్రభుత్వ పథకాలను ప్రజలు ఎండార్స్ చేశారు. చాలా స్పష్టంగా, ప్రజాస్వామ్యంలో, ప్రజా ఇష్టాఇష్టాలకు, ప్రజా వ్యతిరేకతకు, ప్రజలకు సపోర్ట్‌గా ఉండటానికి దానికి మించిన గీటురాయి ఇంకోటి ఉండదు. కాబట్టి, దానిని విభేదిస్తున్నాను. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు బాధ్యత గల వ్యక్తి, నాకు వ్యక్తిగతంగా మంచి మిత్రులు. వీరు సత్యదూరమైన రెండు విషయాలు చెప్పారు. ముఖ్యమంత్రి గారు లగ్జరి జట్ తీసుకొని, చైనాకు పోయారు. దాంట్లో రూ.15 నుండి18 కోట్ల రూపాయలు ఖర్చు చేశారనే సమాచారం ఉన్నదని ఆయన చెప్పారు. అధ్యక్షా, వరల్డ్ ఎకానామిక్ ఫోరం నుంచి ఇన్విటేషన్ వస్తే, చైనా యొక్క స్లోగన్ "గో గ్లోబల్" వారి దగ్గర ఓవర్ ఇన్వెస్ట్‌మెంట్‌పై, మార్కెట్ క్రాష్ అవుతున్నందున, చైనాలో ఉన్న పెట్టుబడిదారులను, వ్యాపారవేత్తలను ఆ దేశ ప్రభుత్వం ఘంటాపథంగా చైనా యొక్క స్లోగన్ గో గ్లోబల్ అని చెబుతోంది. నేను వెళ్లే సందర్భంలో మిత్రులు ఇచ్చిన సలహాలు, సూచనలు తీసుకున్నాను. నా వెంట మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, పరిశ్రమల శాఖ కార్యదర్శులు ఉన్నారు. నేను ఒక్కడినే పోయినట్లు చెప్పారు. It was a17 member delegation. The trip was for 9 days. We made visit to six cities in China, and participated in 13 business meetings. వరల్డ్ ఎకానమిక్ ఫోరం కాకుండా, 13 బిజినెస్ మీటింగ్స్‌లో పాల్గొని, అనేక కంపెనీలతో, రాష్ట్ర ప్రభుత్వాలతో, అనేక స్థానిక ప్రభుత్వాలతో, చర్చోప చర్చలు చిన్న చిన్న MOU లు చేసుకొన్నాము. రాబోయే రోజుల్లో కొన్ని ఫలితాలు ఇవ్వబోతున్నాయి. ఆ సందర్భంలో, నేను వెళ్లిన విమానం ఖర్చు కేవలం రూ.2.3 కోట్లు, మేము అక్కడ ఉన్న దానికి, తిన్న దానికి, మేము వాడిన కార్ల కిరాయిలకు, అన్నిరకాల ఖర్చులు కలుపుకొని 72 లక్షలు. విమాన ఖర్చు, 9 రోజుల 15 మంది డెలిగేషన్స్, మేము తిరిగిన కార్లు, తిన్న ఖర్చు, అన్ని రకాల ఖర్చులు కలిసి మొత్తం రూ.2.75 కోట్లు ఖర్చు కాగా, వారు రూ. 10 నుండి 12 కోట్ల రూపాయలకు పైగా ఖర్చయిందని చెప్పడం సత్యదూరం. అది కరెక్ట్ కాదు. రెండో విషయంలో 600 కోట్ల రూపాయల విలువగల పనిని ఎగ్జార్బిటెంట్‌గా పెంచి రూ.3000 కోట్లకు నామినేషన్ ఇచ్చారని చెప్పారు. ఇప్పటివరకు ఆ విధంగా ఎవరికి కాంట్రాక్ట్ ఇవ్వలేదు. అలాంటి ఉదంతం లేనే లేదు. అలా ఇచ్చే అవసరం కూడా మాకు లేదు. సభ్యులు చాలా విషయాలు చెప్పారు. అప్పుల ఊబిలోకి పోతున్నామని చెప్పారు. అప్పు ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కానీ, కేంద్రానికి కానీ కొంత వెసలు బాటు ఉంటుంది. ఆర్టికల్ 292, 293 కింద ఉన్న FRBM యాక్ట్, ఇతరత్ర వెసలు బాటు ప్రకారం కేంద్రం, రాష్ట్రాలు అభ్యుదయ కార్యక్రమాల అవసరాల కోసం అప్పులు చేస్తాయి. రెండు రకాల కేటగిరీల రాష్ట్రాలు మన దేశంలో ఉన్నాయి. స్పెషల్ కేటగిరీ స్టేట్స్‌కి FRBM అంతగా ఉండవు. కేంద్రం ఇచ్చే నిధులపైనే వారి ఆర్థిక పరిస్థితి ఆధారపడి ఉంటుంది. మన దేశంలో 18 రాష్ట్రాలు నాన్ స్పెషల్ కేటగిరి రాష్ట్రాలు ఉన్నాయి. అందులో తెలంగాణ ఒకటి. నార్త్-ఈస్ట్ స్టేట్స్, ఉత్తరఖండ్, కాశ్మీర్ లాంటి స్టేట్స్, స్పెషల్ కేటగిరి రాష్ట్రాలు. వాళ్ల లెక్కలను పెద్దగా పరిగణనలోకి తీసుకోరు.

5.30 సా. నాన్‌స్పెషల్‌కేటగిరి స్టేట్స్ మాత్రం 18 ఉన్నాయి. ఇందులో భారత దేశపు అప్పులు 47 శాతం, తెలంగాణ రాష్ట్రం 16.1శాతం అదే ఇతర రాష్ట్రాలతో మనం పోల్చుకుంటే పంజాబ్ 30.7శాతం, గోవా చిన్న రాష్ట్రం తక్కువ జనాబా అయినప్పటికి 30.5శాతం, ఉత్తర ప్రదేశ్ 28.2, కేరళ 26.5, బీహార్ 23.8, గుజరాత్ 23.5, మధ్యప్రదేశ్ 23.5 ఈ విధంగా రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, హర్యాణ, జార్ఖండ్, ఒరిస్సా, మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక ఇన్ని రాష్ట్రాలకూ 17శాతానికి ఎక్కువగా అప్పులు ఉన్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌కి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడే ఉన్నాము. భవిష్యత్తులో ప్రమాదం సంభవిస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పే ప్రయత్నం చేశారు. అది కరెక్ట్ కాదు. ఇవి మేము చెప్పిన లెక్కలు కాదు. కేంద్ర ఆర్థిక శాఖ, కేంద్ర స్టాటస్టికల్ డిపార్ట్‌మెంట్ వద్ద ఎప్పటికప్పుడు నమోదు అయి ఉండే వివరాలు, నా సొంత కవిత్వం కాదు. ఎవరైనా వెబ్‌సైట్‌లో చూస్తే లభించే సంఖ్యలే. అదే కాకుండా అప్పులకు సంబంధించి మన పర్క్యాపిటా ఇన్‌కమ్ ఎంత, దానిలో పర్సంటేజ్ ఎంత అనేది కూడా చూస్తారు. పర్క్యాపిటా ఇన్‌కమ్‌లో పంజాబ్ 36శాతం, గోవా 35శాతం, ఉత్తర ప్రదేశ్ 33శాతం, కేరళ 30శాతం, గుజరాత్ 28శాతం, మధ్యప్రదేశ్ 28శాతం ఈవిధంగా రాజస్థాన్, బీహార్, హర్యాణ, ఒరిస్సా, జార్ఖండ్, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు వీరందరు 20శాతం 30శాతం ఉంటే, తెలంగాణ 19శాతం ఉంది. మన కన్నా క్రింద ఉన్న ఏకైక రాష్ట్రం చత్తీస్‌ఘడ్ 17శాతం ఉంది. ఇవి కూడా భారత ప్రభుత్వం వద్ద ఉన్న లెక్కలే. కేంద్ర స్టాటిస్టికల్ డిపార్ట్‌మెంట్ వద్ద ఉన్న లెక్కలే. మనం మన అప్పును చూసి పెద్ద ఆగమై గందరగోళం కావాల్సిన అవసరం లేదు. మన గ్రోత్ రేటును బట్టి, ఎఫ్ఆర్‌బిఎమ్ అప్పులు గాని, ఔట్ ఆఫ్ ఎఫ్ఆర్‌బిఎమ్ తీసుకునే అప్పుల పరిమితి కూడా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉంటుంది. మనం ఎటు పడితే అటు చేయడానికి అధికారం లేదు. ఒకవేళ చేసినా ఒక్క నిమిషంలో కట్ చేస్తారు. ఆర్‌బిఐకి ఆదేశాలు వెళ్తాయి. మన పరిమితులకు లోబడి ఉన్నంత వరకే అప్పులు తీసుకోగలుగుతాము, తప్ప beyond that limit no State can go in India. సెంట్రల్ స్టాటిస్టికల్ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రం యొక్క గ్రోత్ రేటు వారి వారి జిల్లాల ప్రకారం 2012-13సం.లో 2.4 శాతం ఉంటే, 2013-14సం.లో 16.4 శాతం, 2014-145సం.లో 8.8 శాతం, 2015-16సం.లో 11.7 శాతం గ్రోత్ రేటుగా ఉంది. ఈ గ్రోత్ మీద ఆధారపడే మనకు అప్పులకు పర్మిషన్ ఇస్తారు. గ్రోత్ లేని దగ్గర అప్పు పుట్టదు. మీరు అప్పు తెద్దామన్నా పుట్టాలి కదా అని పెద్దలు జానా రెడ్డి గారు చెప్పారు. బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ వంటి అప్పు పుట్టని రాష్ట్రాలు కూడా ఉన్నాయి. వృద్ధి రేటు తక్కువగా ఉన్న రాష్ట్రాలకు అప్పులు ఇవ్వరు. ఇంకొక మాట కూడా నేను మనవి చేయాలి. ప్రజలకు, గౌరవ సభ్యులకు, సభకు కూడా తెలియపరచాల్సిన బాధ్యత నాపై ఉంటుంది. మనం తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడ్డాము. ఉదయం కూడా ఏదో సందర్భంలో ఇంటర్వ్యూలో చెప్పాను. తెలంగాణ రాష్ట్రం కావాలని పోరాడింది "నీళ్లు, నిధులు, నియామకాలు" అనే 3అంశాల గురించి.

నిధుల విషయంలో సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీ గారు తమ ఉపన్యాసంలో చెప్పినట్లు 100 per cent we are a Sovereign State. మన దగ్గర జనరేట్ అయ్యే రెవెన్యూ, మనకు వచ్చే సెంట్రల్ డెవల్యూషన్, గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు సెంట్రల్ డెవల్యూషన్ గురించి చెప్పారు. మనకు వారు భిక్షం వేసింది ఏమీ లేదు. Central Devolution is a right of every State in India. సిఎస్ఎస్ ప్రోగ్రామ్స్‌లో మనకు కొన్ని తగ్గినాయి. కాబట్టి, సెంట్రల్ గవర్నమెంట్ పూర్తిగా ఇవ్వలేదని చెప్పడం లేదు. సెంట్రల్ డెవల్యూషన్ అనేది రాష్ట్రాల హక్కు. రావాల్సిందే. ఫైనాన్స్ కమిషన్ అవార్డ్స్ మేరకు సెంట్రల్ గవర్నమెంటు అంగీకరిస్తుంది. ఆ ప్రకారం మనకు వచ్చింది. ఆ ప్రకారం నిధులు సెంట్రల్ డెవల్యూషన్ అయినా, మన సొంత రెవెన్యూ అయినా మన బోర్డర్‌లోనే ఖర్చు అవుతుంది తప్ప వేరే దగ్గరకు పోయే ప్రమాదం పోయింది. సమైఖ్య ఆంధ్రప్రదేశ్ నుండి బయట పడ్డాము కాబట్టి ఆ నిధుల యొక్క కోరిక తెలంగాణ ప్రజలకు నెరవేరింది. ఇక మిగిలిన రెండు విషయాలు నీళ్లు, నియామకాలు. నియామకాలకు సంబంధించి నేను పదే పదే మొన్న కూడా చెప్పాను, మరల మిత్రులందరూ ఈరోజు ప్రస్తావన చేశారు. ప్రస్తావన చేయడం తప్పు అని నేను అనడం లేదు. ప్రభుత్వానికి గుర్తు చేయాల్సిందే, అది వాళ్ల బాధ్యత కూడా. ఆరోజు తెలంగాణ ఉద్యమంలో నేను కూడా అనేక వేదికల మీద అనేక సందర్భాల్లో చెప్పడం జరిగింది. మన రాష్ట్రం మనకు ఏర్పడితే ఒక లక్షమంది ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పాను. ఈరోజు కూడా మేము చెబుతున్నాము తప్పకుండా వస్తాయి. లక్ష ఉద్యోగాలు తప్పకుండా భర్తీ చేసి తీరతాము. దీనిలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదు. గౌరవ సభ్యులందరికీ తెలుసు ఇప్పటికీ డాక్టర్ల విషయంలో, ఎలక్ట్రిసిటి ఉద్యోగుల విషయంలో కమలనాథన్ కమిటీ ఇంకా పంచాయితీ తీర్చలేదు. నేను ఆ మధ్య గొడవ పెడితే సెంట్రల్ డిఓపిటి సెక్రెటరీ గారు వచ్చారు. వారు కొన్ని పరిష్కారాలు చేయాలని అన్నారు. మళ్లీ చెప్తే ఏప్రెల్ 6వ తేదీన వస్తామని చెప్పారు. కమలనాథన్ కమిటీ తనకు లభించిన గడువులోగా

ఈ ఉద్యోగుల పంపకాలు గాని, ఇతర పంపకాలు గాని చేయకపోగా ఇంకొక 6నెలలు ఆ కమిటీకి గడువు కూడా పెంచారు. మన చీఫ్ సెక్రెటరీ గారు, సెక్రెటరీలు మన తరఫున ఉన్న ప్రభుత్వ సలహాదారు ఏకే గోయల్ గారు, ఇతర మిత్రులంతా సీరియస్‌గా పర్స్యూ చేస్తున్నారు. కాబట్టి, ప్రభుత్వ రంగ సంస్థల డిస్ట్రిబ్యూషన్ గాని, ఉద్యోగుల విభజన గాని, ఇంకా కొన్ని ఇతర విషయాలు ఉద్యోగుల విభజన పూర్తి కాలేదు. అది పూర్తి అయితే తప్ప ఏ విషయం తేలనటువంటి పరిస్థితి. మనం ఎలా పడితే అలా రిక్రూట్ చేస్తే ఇబ్బడి ముబ్బడిగా ఇబ్బందులకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అయినప్పటికీ ఈ మధ్యనే సింగరేణితో సహా సుమారుగా 24,500 పైచిలుకు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఆ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ జరుగుతోంది. షార్ట్ పీరియడ్‌లోనే ప్రొద్దున, నిన్న కూడా విద్యాశాఖా మంత్రి గారు ప్రకటించారు. సుమారు 10వేల పైచిలుకు ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి నేడో రేపో నోటిఫికేషన్ కూడా విడుదల చేయబోతున్నారు. అంటే 34వేల ఉద్యోగాల నియామకాలు జరుగుతున్నాయి. గ్రూప్-2 గురించి మిత్రులు లక్ష్మణ్ గారు, సభ్యులు ఆర్. క్రిష్ణయ్య గారు నన్ను కలిసి చెప్పినప్పుడు మరల ఆ లెక్కలు తీయించాము. ఇంతకు ముందు 4వందల పైచిలుకు ఉద్యోగాలు నోటిఫై చేశారు. నేను లెక్కలు అడిగిన తరువాత మరో ఐదారు వందల ఉద్యోగాలు ఉన్నాయని చెప్పారు. వివిధ కారణాల వలన నోటిఫికేషన్ తేదీని కూడా వాయిదా వేశాము. బహుశా రాబోయే నాలుగైదు రోజుల్లో నోటిఫికేషన్ ఇచ్చే పరిస్థితిలో ఉంటుంది. తెలంగాణ నిరుద్యోగ యువతకు నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఇంటికో ఉద్యోగం ఏ మహాత్ముడు పుట్టించారో నాకు తెలియదు. అది వట్టి భ్రమ, భ్రాంతి తప్ప నిజం కాదు. టీఆర్ఎస్ పార్టీగా గాని, నేనుగా గాని ఎక్కడా చెప్పలేదు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రమే కాదు, భారత ప్రభుత్వం కూడా ఆ పని చేయజాలదు. భారత దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ పని చేయజాలదు. ఉదాహరణకు మన దగ్గర ఒక కోటి మూడు లక్షల కుటుంబాలు ఉన్నాయి. ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలంటే ఒక కోటి మూడు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలి. అసలు ఇప్పుడు మన దగ్గర ఉన్న ఉద్యోగాల సంఖ్యే మూడు లక్షలు. ఒక కోటి మూడు లక్షలు ఏ ప్రభుత్వం అయినా ఇవ్వగలుగుతుందా. మా ప్లేస్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా ఇవ్వగలుగుతుందా, ఇంకే ప్రభుత్వం ఉన్నా ఇవ్వగలుగుతుందా, ఇది సాధ్యమయ్యే పనేనా, కాబట్టి మనం యువతను ప్రోవోక్ చేసే బదులు అవసరమైన స్కిల్స్ నేర్చుకుని ప్రవీణులను కావాలని చెబుదాము. సున్నం రాజయ్య గారు చెబుతున్నప్పుడు నేను అక్కడ చాంబర్‌లో ఉన్నాను. 50లక్షల మంది కార్మికులు తెలంగాణలోని పరిశ్రముల్లో పని చేస్తున్నారు. వారికి వేతనం సరిగా రావడంలేదు, వేతనాలు వచ్చే విధంగా చూడాలని వారు అన్నారు. అంటే వారు పోను అనేక లక్షల మంది ఈరోజు ఐటి రంగంలోను, అనేక రంగాల్లోను పని చేస్తున్నారు. కాబట్టి, సభ్యులతోగాని, బయట ఉన్న యువకులతో గాని, నా ఉపన్యాసం వింటున్న ప్రతి ఒక్కరితో గాని నేను మనవి చేసేది కేవలం ప్రభుత్వంలోనే ఉద్యోగం వస్తుంది అనే కలలో ఉండి యువకులు వారి భవిష్యత్తును చెడగొట్టుకోవద్దు. ప్రభుత్వంలో ఉన్నంత మేరకు, అవకాశం ఉన్నంత మేరకు ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేస్తుంది. కొన్ని కొత్త ఉద్యోగాలు కూడా సృష్టిస్తుంది. మిషన్ భగీరథలో 5వందల మందిని రిక్రూట్ చేశాము, వ్యవసాయంలో వెయ్యి మందిని రిక్రూట్ చేశాము.

**5.40 సా.** మిషన్ కాకతీయ భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా కొత్త పోస్టులను సృష్టించి కాబినెట్‌లో శ్యాంక్షన్ చేసి 500 మంది నియమించుకున్నాము. అవసరమైన చోట కొన్ని లిమిట్స్‌ని పెట్టుకుని కొత్త పోస్టులను సృష్టించబడి, నియమించబడుతాయి. ప్రభుత్వ ఖాళీలు భర్తీ చేయడం జరుగుతుంది. ఒక రేషనలైజ్‌లో భాగంగా వెళుతుంది. ఎంత వెళ్లినా లక్షా, లక్షన్నర వరకు వస్తాయి, తప్పా, ఉద్యోగం వస్తుందని ఎవరు చెప్పినా తప్పే, ఆ భ్రాంతిలో మనం ఉండద్దు, అనవసరంగా రాష్ట్ర యువతను ఆ గందరగోళానికి గురి చేయవద్దు. అది మంచిది కాదు, సమాజ శ్రేయస్సుకు మంచిది కాదు. లక్ష ఉద్యోగాలు వస్తాయని ఆ రోజు ఏదైతే చెప్పడం జరిగిందో వాటిని ఈ టర్మ్ లోపు ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఉత్తమ్ కుమార్ రెడ్డి గారూ, అప్పుల గురించి భయపడవలసిన అవసరం లేదు. తెలంగాణ రాష్ట్రంలో అవసరము, అత్యవసరమైన ఇన్వెస్ట్‌మెంట్లు ఏమిటి, ఇన్వెస్ట్‌మెంట్స్ వేటిపై చేయాలి. ఇప్పటివరకు ఉన్న 10-20వేల ఆయకట్టలతోపాటు, ఇంకో 70-80లక్షల ఎకరాలకు నీళ్లు తెచ్చుకుని ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసుకుని, ఒక కోటి ఎకరాలకు నీళ్లు వస్తే మనం కలలు కన్న ఆకుపచ్చ తెలంగాణ, సస్యశ్యామల తెలంగాణగా తయారవుతుందని మనందరి కోరికగా ఉంది. వంద శాతం అది జరిగి తీరాలి. అది జరగాలంటే గాలిలో నుంచి రాదు. ఈ విధంగా జరగాలంటే పెట్టుబడులు పెట్టాలి. మూడు నుంచి ఐదు సంవత్సరాల సమయం తీసుకుని ఆ ప్రాజెక్టులు పూర్తి చేయవలసిన బాధ్యత మనపై ఉంటుంది. దానిలో రీడిజైనింగ్ కావచ్చు, ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు, newly conceived project like పాలమూరు ఎత్తిపోతల పథకం,

డిండి ప్రాజెక్టు, వీటన్నిటికీ కలిపి రాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన ఇన్‌వెస్ట్‌మెంట్‌పై మేము మదింపు చేశాము. రాబోయే ఐదు సంవత్సరాల్లో లక్షా నలభై నుంచి లక్షా యాభైవేల వేల కోట్లు రూపాయలు ఖర్చు పెడితే ఈ ప్రాజెక్టులన్నీ పూర్తై మనం అనుకున్నట్టు కోటి ఎకరాలకు నీళ్లు వస్తాయి. ఆ పెట్టుబడులు పెట్టి తీరాల్సిందే, మన బాధ్యత, మనం వీటి నుంచి తప్పించుకోలేము. Beg, Borrow or steel అప్పు చేస్తామా, కేంద్రం నుంచి తెచ్చుకుంటామా, మన సొంత నిధులు పెడతామా, ఏ విధంగా పెట్టైనా పనులు చేయాల్సిందే, కట్టాల్సిందే.. మిషన్ భగీరథ Non repaying scheme అని ఉత్తమ్ కుమార్ రెడ్డి గారన్నారు. కొన్ని స్కీములు మానవాభివృద్ధికి సూచికలుగా ఉంటాయి. ప్రతి ఇంటికి, ప్రతి ఒక్కరికీ, ప్రతిరోజు క్రమం తప్పకుండా పరిశుభ్రమైన మంచినీరు అందించగలిగితే It is a great asset. It is a very wonderful asset. Even ఎమ్ఎన్‌డిపి కానీ, వరల్డ్ బ్యాంకు, అంతర్జాతీయ రంగ సంస్థలు, పెట్టేటటువంటి వీటిని key performance indicators అంటారు. Providing safe drinking water to each and every person is the greatest achievement అని Million Development Goals లో ఎవరు నిర్ణయించారో అందులో ఉంది. కనుక వీటిని అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. Mission Baghiradha is an excellent programme దీనిపై ఎవరికీ అనుమానాలు అవసరం లేదు. ఎంత పెట్టుబడైనా పెట్టి, నీళ్లు రావాల్సిందే. రాబోయే 50 సంవత్సరాల త్రాగునీటి అవసరాలు పరిగణనలోకి తీసుకున్నాము. We must spend a rupee extra, but మరల మరల భూమిని త్రవ్వి పైపులైను, ఇన్‌టేక్ వెల్స్ వేయలేము. కనుక మనకున్న హక్కులను బట్టి, గోదావరి, కృష్ణ నుంచి ఎన్ని నీళ్లు రావాలనే విషయాలపై సమగ్రమైన లెక్క తీసుకుని దానిని మదింపు వేసి, వ్యాక్పోస్ లాంటి సంస్థలతో వెట్టింగ్ చేయించి, ఒక నిర్ధారణకు వచ్చాము. పరిశ్రమలు ట్యాక్స్ పే చేస్తున్నాయి, కనుక 10 శాతం పైపు వాల్యు పెట్టడం జరిగింది. పరిశ్రమలకు సప్లై చేస్తే వివిధ సందర్భాల్లో గతంలో 33శాతమని చెప్పుకునేవారము. భారతదేశంలో ప్రొడ్యూస్ అవుతున్న ఫార్మాలో India has become a champion. We are occupying 41% of the Country's Pharma products అని సగర్వంగా తెలియచేస్తున్నాను. శాంతాబయోటెక్ ఫార్మా కంపెనీ వరప్రసాద్ రెడ్డి గారు హైలీ కమిటెడ్, నీతిమంతుడైన పారిశ్రామికవేత్త. పందల, వేల కోట్ల రూపాయల డ్రగ్‌ని చీప్‌గా తయారు చేసి పేదలకు ఇస్తుంటారు. ఒక సందర్భంలో వారితో మాట్లాడేటప్పుడు, మాకు ఫార్మా ఇండస్ట్రీ తెలంగాణలో ఉంది. దానికి ట్రీటెడ్ వాటర్ మీరు సప్లై చేసే ఆలోచన చేయమనీ గత మూడు సంవత్సరాలుగా అడుగుతున్నా ఇవ్వడం లేదు. కాబట్టి మీరు ఇప్పించండి అని నన్ను అడిగారు. మెదక్‌లో తుఫ్రాన్ దగ్గర ప్రత్యేకంగా జిల్లా కలెక్టరు గారికి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు తెలిపి అక్కడ వారికి కనెక్షన్ ఇప్పించడం జరిగింది. మనం ట్రీటెడ్ వాటర్ సప్లై చేస్తాము కనుక వారు మంచి రెవెన్యూ మనకిస్తారు. ఇందులో గ్రామాలే కాకుండా, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, పట్టణాలు వేరుగా పెట్టలేదు. Mission Baghiradha will supply drinking water to every town of Telangana and every village of Telangana. మున్సిపాలిటీల నుంచి మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యూఎస్ వారు చేసినా బల్క్ సప్లై మున్సిపాలిటీలు చేస్తారు. మున్సిపాలిటీల నుంచి భగీరథకు పెట్టిన ఖర్చు వాపసు వస్తాయి. ప్రజల స్పందన చూసిన తరువాత రూరల్ ఏరియా గురించి తరువాత ఆలోచించుకోవచ్చు. ఇది మొత్తం నాన్ రెమ్యూనరేటరీ కాదు. ఈ ప్రాజెక్టు 30-50 సంవత్సరాలకు డిజైన్ చేసుకున్నాము. కొంత ఖర్చు మనకు ఎక్కువనిపించినా భవిష్యత్తులో సత్ఫలితాలు, ఆరోగ్యాన్ని ఇచ్చే కార్యక్రమం కనుక దీనిని తీసుకున్నాము. ఈ పని ముందే చేసి ఉంటే, మనకు ఈ బాధ ఉండేది కాదు, ఇంత ఖర్చు అయ్యేది కాదు. గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నదేమంటే, తెలంగాణకు ఉన్న ప్రధానమైన ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఇరిగేషన్, పవర్, డ్రింకింగ్ వాటర్. వీటి తరువాత Creation of infrastructure like roads కావచ్చు, ఇతర విషయాలు కావచ్చు. వీటిపై ఇన్‌వెస్ట్‌మెంట్ అవసరం ఉంటుంది. ఈ సంవత్సరం స్టేట్ ఓన్డ్ రెవెన్యూ 15శాతం మన రెవెన్యూలో వృద్ధి కనిపిస్తున్నది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వేగంగా ఆదాయం తెచ్చి పెడుతోంది. జిహెచ్ఎమ్‌సి ఎన్నికల తరువాత వ్యాపారవేత్తలకు స్పష్టత వచ్చింది, కనుక హైదరాబాదులో రియల్ ఎస్టేట్ రంగం ఊపు అందుకుంటున్నది. దీనితో ఆదాయం పెరుగుతోంది. 2019-20 సంవత్సరాల్లో బడ్జెట్ పెట్టేనాటికి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ Definitely it will cross 2.00 lakh crores అని మనవి చేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ఉండి కుచించుకుపోయాము, సొంత రాష్ట్రానికి వచ్చిన తరువాత Our economic buoyancy is very good కనుక ఈ అప్పుల వల్ల భయపడే అవసరం లేదు. మేము అవగాహన చేసుకున్న పద్ధతి సభ్యుల ముందు పెడుతున్నాను. మిషన్ భగీరథ, ఇరిగేషన్ ప్రాజెక్టులపై, దాదాపు రూ.2లక్షల కోట్లు మనం పెట్టినట్లైతే ఆ తరువాత ఇంత ఇన్వెస్ట్‌మెంట్ పెట్టవలసిన అవసరం తెలంగాణ రాష్ట్రానికి తగ్గుతాయి. అప్పుడు పేదరికంపై దాడి చేయగలుగుతాము. అన్ని పట్టణాల్లో అండర్ గ్రౌండ్

డ్రైనేజీలు పెట్టుకోవచ్చు. ఎక్కువ ఇన్‌సెన్సిటివ్‌లు ఇచ్చి పరిశ్రమలను ఆకర్షించే దిశగా పోతాము. కనుక అప్పు కట్టడం విషయం కాదు, భవిష్యత్తులో ఎవరికీ ప్రమాదం లేదు, దీని గురించి కలత చెందవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. అప్పులు రెండు, మూడు రకాలుగా ఉంటాయి. FRBM క్రింద తీసుకునే అప్పు ఒకటి, Out of Budget against GSDP Government guarantee's పై తీసుకునే అప్పు, మూడవ రకం అప్పుని Project Hypothecation loans అంటారు. మనం పవర్ సెక్టార్‌లో రూ.91వేల కోట్ల పెట్టుబడులు సమకూర్చామని చెబుతున్నాము. రూ.24వేల కోట్లు Mandate to NTPC by the Parliament of India. వారు అమలు చేసి తీరాల్సిందే, వారు ఆల్‌రెడీ ప్రారంభం చేశారు. 1600మెగావాట్ల కోసం రామగుండంలో పనులు ప్రారంభమయ్యాయి. రూ.24వేల కోట్ల పెట్టుబడులు, NTPC పెడుతుంది. డెడికేటెడ్‌గా 4000మెగావాట్లు మనకు సప్లై చేస్తుంది. నీళ్ల పెట్టుబడులే 6వేల మెగావాట్లు అదనంగా మనం జన్‌కో ద్వారా చేస్తున్నాము. సింగరేణి నాలుగున్నర కోట్ల రూపాయలు 6000మెగావాట్లకు పెడుతోంది. మిగిలినవి జెన్‌కో, ట్రాన్స్‌కో, ఉత్పత్తి చేయడానికి, ట్రాన్స్‌మిషన్ చేయడానికి, ఆ అప్పులు తీసుకున్నాము. వీటిని ప్రాజెక్ట్ Hypothecation loans అంటారు.

**5.50 సా.** ఒక్క వ్యవసాయ విద్యుత్‌కు మాత్రమే సబ్సిడీ ఇస్తాము. వారికి ప్రభుత్వమే సబ్సిడి చెల్లిస్తుంది. వారి కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.4000కోట్లు చెల్లిస్తుంది. మిగిలిదంతా విద్యుచ్ఛక్తి బోర్డుకు అది కమర్షియల్ కావచ్చు, ఇండస్ట్రియల్ కావచ్చు, ఎస్.టి లాండ్స్‌కు కావచ్చు, వాళ్లందరికి రెవెన్యూ రూపంలో చెల్లిస్తుంది. వాళ్లే ఆ లోన్స్ సెటాఫ్ చేసుకుంటారు. భారతదేశంలో ఏ రాష్ట్రమైనా సరే ఇదే విధానాన్ని అవలంభిస్తున్నది. మనం భిన్నంగా కొత్త పద్ధతుల్లో ఏమీ చేయడం లేదు. ఎక్సెస్‌కి ఏమీ పోవడం లేదు. we are very much within our limits, we are fully conscious of what we are doing. దాని గురించి మనం భయపడవలసిన అవసరం లేదు. చింతించనవసరం లేదు. మన ప్రోగ్రెస్ బ్రహ్మాండంగా ఉంటుంది. మన గ్రోత్ బాగుంది. మూడు నాలుగు సంవత్సరాల తర్వాత ఇంత మొత్తంలో మనం ఇన్వెస్ట్ చేయవలసిన అవసరం మనకు ఉండదు.

మరొక మాట గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 31వ తారీఖు నాడు ఇరిగేషన్‌కు సంబంధించి సమగ్రంగా చర్చ జరుగవలసిన అవసరం ఉన్నది. ఆ చర్చను ఎలక్ట్రానిక్ మీడియాలో నేను ప్రజెంట్ చేసి హౌస్‌ను ముగించుకొని వెనక్కు వెళ్లే ఉద్దేశ్యం నాకు లేదు. తమరిని నేను కోరాను. తమరు అనుమతి కూడా ఇచ్చారు. ముందు మీరు నిర్ణయించిన సమయానికి 31వ తేదీ నాడు ఆ చర్చ మొదలు కాకముందే, హౌస్‌లో ప్రొసీడింగ్స్ కావాలని నేను కోరుకుంటున్నాను. ఇది తెలంగాణ చరిత్ర. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఏమి చేపట్టింది అనేది తెలంగాణ అసెంబ్లీలో రికార్డులో ఉండవలసిన అవసరం ఉన్నది. కాబట్టి అసెంబ్లీలోనే ప్రదర్శన చేసుకుందాము. గౌరవ మండలి సభ్యులకు నేను విజ్ఞప్తి చేశాను. ఆ రోజు ఈ సభలో ఉన్న గ్యాలరీల్లో వారు కూర్చొని చూడవచ్చు. ప్రజెంటేషన్ కోసం మీరు నాకు పర్మిషన్ ఇచ్చారు. ఏ ప్రజెంటేషన్ అయితే మీకు చూపెట్టబోతున్నానో అందులో వాస్తవాలు ఉంటాయి. అది గూగుల్ మ్యాప్ లాగ ఉండదు. అది నేను తీసే ఫోటో కూడా కాదు. సభలో ఉన్నటువంటి 120మంది శాసనసభ సభ్యులకు మేము పెన్‌డ్రైవ్‌లను కూడా సప్లై చేస్తాము. రెండున్నర గంటల పాటు ఉన్న వాస్తవాలన్నింటిని చెప్తాను. దాని కాన్సెప్ట్ ఏమిటి, దాని పరిస్థితి ఏమిటి మహారాష్ట్ర ఏమి కట్టింది. కర్ణాటక ఏమి కట్టిందని, నీళ్లు మనకు ఎక్కడ నుండి లభ్యమౌతున్నాయి, సిడబ్ల్యుసి రికార్డుల్లో ఏమి ఉన్నాయని వీటన్నింటి గురించి సభలో నేను వివరంగా చెబుతాను. నా ప్రజెంటేషన్ అయిన తర్వాత లంచ్ బ్రేక్ ఇవ్వండి. అన్ని పార్టీల వారిని వారికి ఎవరైతే నిష్ణాతులు, ఇంజనీర్లు, నీటిపారుదల నిపుణులు, వారికి ఎవరైతే సలహాలు ఇస్తున్నారో వారందరిని తీసుకొని రమ్మని చెప్పండి. సభ్యులు కోరితే వారికి స్పెషన్ గ్యాలరీ నుంచి చూడటానికి పర్మిషన్ ఇవ్వండి. లంచ్ బ్రేక్‌లో సభ్యులు వారి వారి కార్యాలయాలల్లో పెన్‌డ్రైవ్ పెట్టి వారు కూడా విశ్లేషణ చేసుకోవచ్చు. నేను చెప్పిన మాటను వారు ఏలాగో నోట్ చేసుకుంటారు కాబట్టి వాళ్లకు త్వరగా అర్థమవుతుంది. లంచ్ బ్రేక్ తర్వాత ఎంత టైమ్ అయితే అంత రాత్రి 11గంటలు అయినా ఫర్వాలేదు. మనం సంపూర్ణంగా చర్చను చేద్దాము. నేను ప్రజెంటేషన్ చేసి వెనక్కు వెళ్లే పరిస్థితి లేదు. మనం చర్చ చేసి పూర్తి స్థాయిలో మీరు ఏ క్లారిఫికేషన్ అడిగినా మీకు ఏ సందేహం వచ్చినా, మీరు మీ లెజిస్లేచర్ కార్యాలయాల్లో పెన్‌డ్రైవ్‌ను చూసుకున్నా, ఇక్కడ సంపూర్ణంగా అర్థం కాకపోయినా ఎంత సమయం అయినా సరే, అవసరమైతే తరువాత రోజు సభా కాలాన్ని పొడగించి అయినా సరే, చర్చ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మాకు ఎటువంటి బేషజాలు లేవు. ప్రాజెక్టు ఇక్కడే కట్టాలని లేదు. ప్రభుత్వం కోరుతున్నది ఒక్కటే వీరితో పంచాయితీ, వారితో పంచాయితీలు పెట్టుకొని గొప్పలకు పోవడం,

తగాదాలు పడి గొప్పలకు పోవడం, మాకు అలవాటు లేదు. Live and let live, ఇచ్చి పుచ్చుకో, బ్రతుకనిచ్చి బ్రతుకు అనే సిద్ధాంతాన్ని నేను అవలంభిస్తున్నాము.

ప్రజలు మన నుంచి ఏమి కోరుకుంటున్నారో వాటిని త్వరగా నెరవేర్చాలి. వారికి నీళ్లు కావాలి. నీళ్లు ఎక్కడైతే త్వరగా వస్తాయి. వివాదాస్పదం లేకుండా చేసుకొని సులభతరంగా పరిష్కారం చేసుకొని నీళ్లు తీసుకొని వచ్చేది ముఖ్యమా? బస్తీమే సవాల్ అని గొడవపడేది ముఖ్యమా? గతంలో నేను ప్రతిపక్షంలో ఉండేవాడిని. మిత్రుడు జూపల్లి కృష్ణారావు గారు కూర్చునే చోటనే నేను కూర్చునే వాడిని. ఆ రోజు చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉండేవారు. ఆ సమయంలో 294మంది ఉండే సభలో నేను ఒక్కడినే టిఆర్ఎస్ పార్టీ తరఫున శాసనసభ్యుడిగా ఉన్నాను. అప్పుడు నేను మాట్లాడిన రికార్డులు కూడా నా దగ్గర ఉన్నాయి. నేను మాట్లాడిన సి.డి కూడా నా దగ్గర ఉంది. ఈ రోజు ఏదైతే చెబుతున్నానో, ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గారికి కూడా నేను చెప్పాను. అయ్యా ముఖ్యమంత్రిగారు మీరు పంపుతున్నారు. డైమెన్షన్ మారింది. బస్తీమే సవాల్ అంటే నడువదు. కర్ణాటకలో ఒక ప్రభుత్వం ఉంది. అక్కడ ప్రభుత్వం కర్ణాటక ప్రజల కోసం పని చేస్తోంది. మన ప్రజల కోసం మనం ఏ విధంగా పని చేస్తామో వాళ్లు అక్కడ పని చేస్తారు. ఏదీ కడుతామన్నా బస్తీమే సవాల్ అంటే నడువదు. డిప్లమాటిక్‌గా వ్యవహరించాలి. ఒక రాష్ట్రం ఇంకొక రాష్ట్రంతో రాజకీయంగా చర్చ జరిపి ఒప్పందం చేసుకొని, మ్యూచువల్‌గా అర్థం చేసుకొని వాళ్ల సహకారం మనం తీసుకొని మన సహకారం వాళ్లకు ఇచ్చి మనం ముందుకు పోవాలి. మిత్రులు ఈ విషయాన్ని గమనించవలసినదిగా కోరుతున్నాను. 1974లో వెంగళరావుగారు, ఎస్.బి.చౌహాన్ గారు కలిసి లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు ఒప్పందం చేసుకున్నారు. ప్రాజెక్టు రాలేదు. ఎందుకు రాలేదు. కారణం ఏమిటి? 40 సంవత్సరాలకు పిడికెడు మట్టి కూడా తీసిన పరిస్థితి అక్కడ లేదు. ప్రాజెక్టు ప్రారంభం కాలేదు. ఎందుకు ప్రాజెక్టు ప్రారంభం కాలేదని మేము మహారాష్ట్రను అడిగాము. ప్రాజెక్టు కడుతారా లేదా అసలు సంగతి ఏమిటని అడిగాము. మేము ఈ విషయాన్నీ చాలా సార్లు మీకు కూడా చెప్పాము. ఏ ప్రభుత్వం అయినా కావచ్చు, ఏ నాయకుడు అయినా కావచ్చును ప్రయత్నం చేస్తున్నామని చెబుతారు. అదిలాబాద్‌లో ఎన్నికల్లో నిల్చున్న ప్రతి ఎంఎల్ఏ ఈ సారి నేను లోయర్ పెన్‌గంగను తీసుకొని వస్తాను అని చెబుతారు. ఎలక్షన్స్ అయిపోయే లోపు ఆ పని జరగదు. ఆ నాయకులు ఓడిపోతారు. మళ్లీ కొత్త ఆయన వస్తాడు మళ్లీ ఆయన కూడా నేను పెన్‌గంగను తీసుకొని వస్తాను అని చెపుతాడు. ఎవరూ ఎన్ని చేసినా ప్రాజెక్టు ప్రజలకు చేరలేదు. ఎందుకు ఈ విధంగా జరుగుతోందా అని మేము ప్రయోగం చేశాము. లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు వెంగళరావుగారు, ఎస్.బి.చౌహాన్ గారు ఒప్పందం చేసుకున్న ప్రకారం ప్రాజెక్టులను కడితే 36పెద్ద గ్రామాలు మహారాష్ట్రలో మునుగుతాయి. అక్కడ కూడా ఆ ప్రాంత ఎంఎల్ఏలు నిరాహార దీక్షలు చేశారు. అసెంబ్లీలోధర్నాలు చేశారు. పోడియం ముందుకు పోయారు. కానీ వాళ్లు ప్రాజెక్టును కట్టలేకపోయారు. చివరకు వాళ్లు ఏమన్నారంటే మేము లోయర్ పెన్‌గంగను కట్టలేము. మా వల్ల కాదన్నారు. అది జాయింట్ ప్రాజెక్టు. ముంపు వాళ్ల దాంట్లో ఎక్కువగా ఉన్నది. ప్రత్యామ్నాయంగా ఏమి చేద్దామని అడిగాము. వాళ్లు ఏమని చెప్పారంటే, ముంపు లేకుండా బ్యారేజీలు కట్టుకుందాము. ఏదైతే బేలా, థాంసీ, జైనత్ అనేటువంటి మూడు మండలాలకు 50నుంచి 60 ఎకరాలు వస్తాయని మీరు ఆశిస్తున్నారు. మేము అభ్యంతరం చెప్పడం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు మీతో ఒప్పందం చేసుకున్నాము. కాబట్టి బ్యారేజీలు నిర్మించుకోమని చెప్పారు. ఇప్పుడు చెనాకా, కొరాటా బ్యారేజ్ మనం కడుతున్నాము. మిగిలినవన్నీ వాళ్లు కట్టాలి. మనం కట్టే బ్యారేజి నుంచి వాళ్లకు నీళ్లు పోతున్నాయి. వాళ్లు కట్టే బ్యారేజి నుంచి మనకు నీళ్లు వస్తున్నాయి. అదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి రావలసిన నీళ్లు ఆనాటి పెద్దలు వెంగళరావుగారు, ఎస్.బి.చౌహాన్‌గారు లోయర్ పెన్‌గంగను కట్టి తేస్తామనుకున్నారో మారిన పరిస్థితుల వల్ల మహారాష్ట్ర అసహాయతను వ్యక్తం చేసిన దాని వలన అది Shelve అయిపోయింది. ఈ రోజు బ్యారేజీల రూపంలో నీళ్లు వస్తున్నాయి. ఎటూ పోయి నీళ్లు తెచ్చుకోవాలి కానీ కాలయాపన జరిగి సంవత్సరాలు గడిచి, టర్మ్‌లు అయిపోయి దశాబ్దాలు గడచి, ప్రజలను నిరాశపరిస్తే ఇవాళ ఏమి జరిగిందో మీఅందరికి తెలుసు. ఈ రోజు Drought అని మాట్లాడుతున్నాము. Drought or No Drought, every summer is a Drought for Telangana. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనన్ని బోర్‌వెల్స్ మన రాష్ట్రంలో ఉన్నాయి. ఎక్కువగా బోర్లు వేయడం ద్వారా భూమిలో నీటి శాతం తగ్గింది. రైతులు కొన్ని వేల కోట్లు పెట్టబడి పెట్టి బోర్‌వెల్స్ త్రవ్వి మోటర్లు బిగించారు. నీళ్లు లాగుతున్నారు. ఎక్కడ నుంచి నీళ్లు వస్తాయి. Unless the land is recharged. నీళ్లు రావు. అందుకే ప్రతి సంవత్సరం మాములు సందర్భాలల్లో సాధారణ వర్షపాతం ఉన్నా వేసవి వచ్చిందంటే మళ్లీ కరువు వస్తుంది. శాశ్వత కరువు నివారణ కోసం మిషన్ భగీరథను చేపట్టాము. నేను సిద్ధిపేట ఎంఎల్ఏగా అనుభవించిన బాధలు నాకు

తెలుసు. కాబట్టి, నేను మిషన్ భగీరథను చేపట్టాను. దయచేసి దాని గురించి వేరే విధంగా ఆలోచించవలసిన అవసరం లేదు. That is a highly positive scheme. It will be really benefiting the people of Telangana. Luckily this year 2016డిసెంబర్ నాటికే6200గ్రామాలకు నీళ్లు రాబోతున్నాయి. ఈ రోజు శ్రీమతి గొంగిడి సునీత గారు ఒక మాట చెప్పారు. హెచ్ఎండబ్ల్యుఎస్ లైన్ నుంచి హైదరాబాద్‌కు నీళ్లు వాడుకునే సౌకర్యం లేదు. కాబట్టి 9అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏప్రిల్, మే నెలల్లోనే నీళ్లు రాబోతున్నాయి. It is a part of Mission Bhagiradha.

6.00 సా. ఈ రకంగా ఆ కార్యక్రమం ముందుకు పోతోంది. ఆ విధంగా మనం కూడా ముందుకు వెళుతున్నాం. అప్పుల గురించి కూడా భయపడాల్సిన అవసరం లేదు. మీరు అవకాశం కల్పించారు కాబట్టి ఇరిగేషన్ మీద ఆ రోజు మనమంతా చర్చిద్దాము. ఇరిగేషన్‌కు సంబంధించి మనం మాట్లాడిన తరువాత మీరు ఏ సూచనలైనా చేయండి. ఈ రోజు చిన్నారెడ్డి గారు మాట్లాడినప్పుడు ఒక సూచన చేశారు. మార్కెట్ కమిటీ రిజర్వేషన్లు మహిళలకు కూడా పెట్టమన్నారు. అప్పటికప్పుడు స్పందించి నిర్ణయం తీసుకున్నాము.

ఇరిగేషన్ ప్రాజెక్టులో కూడా సాఫల్యంగా చర్చ జరిగి ప్రజల ముందుకు వెళ్లాలి. కొన్ని పార్టీలు కొంత మంది వ్యక్తులు ప్రీ ఆక్యుపైడ్ ఎమోషన్స్‌తో ప్రీ ఆక్యుపైడ్ ఐడియాస్‌తో మాట్లాడుతున్నారు. ఈ ఎత్తు ఇంత, ఆ ఎత్తు ఇంత అని మాట్లాడుతున్నారు. నేనొకటే మాట చెబుతాను మీరు అవకాశం ఇచ్చారు కాబట్టి మనం 31వ తేదీన ఫుల్ డే చర్చ చేద్దాం, సరిపోదనుకుంటే సభని 1వ తేదీకి కూడా ఎక్స్‌టెండ్ చేద్దాము. ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంది. మనం మాట్లాడి ప్రజలకు అపోహలు కలిగించొద్దు. ఇంకో విషయంలో కూడా మనం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడే ఎవరో మిత్రులు మాట్లాడుతూ ఏమన్నారంటే కృష్ణలో 290 టి.ఎమ్.సి.లు పై చిలుకు, 912 టి.ఎమ్.సి.లు గోదావరిలో అలకేషన్ ఉందన్నారు. ఇంక గొడవ దేనికి, పంచాయతీ అవసరం ఏముంది? తెలంగాణకు ఉన్న ల్యాండ్ ఎంత? ఏరియబుల్ ల్యాండ్ ఎంత, కల్టివబుల్ ల్యాండ్ ఎంత?

తెలంగాణకు 1,200 టి.ఎమ్.సి. ల నీళ్లు వచ్చి పారితే అంతకన్నా ఇంకేమి కావాలి. కంబైన్డ్ స్టేట్‌లో అవన్నీ పేపర్ మీదకు వచ్చి ఆగిపోయాయి. ఇప్పుడు తెలంగాణ తెచ్చుకున్నాము కాబట్టి దాన్ని నిజం చేసుకోవాలి. దాని కోసం ప్రయత్నం జరుగుతోంది. కాబట్టి అనుమానాలు గాని శశభిశలు గాని అవసరం లేదు. మనమందరం ఒక అవగాహన మీద నిలబడి ఫైట్ చేయాల్సిన చోట యునైటెడ్‌గా ఫైట్ చేద్దాము. ఎందుకంటే బచావత్ ట్రిబ్యునల్ ముందు మన వాదనలు ఉన్నాయి. గోదావరిలో నీళ్లు తీసుకోవడానికి మనం అడుగు తీసి అడుగు వేస్తే పొరుగు రాష్ట్రం ఇమిడియట్‌గా కంప్లైంట్ దాఖలు చేస్తోంది. వాళ్లు పట్టిసీమ కట్టారు డైవర్ట్ చేశారు. నీళ్లు తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు గారు వెళ్లి ప్రారంభోత్సవం చేశారు. ఈ రోజు పేపర్లో ఫోటోలు కూడా వచ్చాయి. అదే స్పీడ్ తో పోలవరం కూడా కడతామంటున్నారు. వాళ్లకేమో ఇబ్బంది లేదు. మనకేమో ఇబ్బంది పెడతామంటున్నారు.

శ్రీశైలం నుంచి నీళ్లు తెచ్చుకుందామంటే అక్కడ గొడవ చేస్తారు. గోదావరి నీళ్లు తెచ్చుకుందామన్న బ్యారేజీలు కట్టుకుందామన్నా గొడవలు చేస్తారు. ఇవన్నీ మనం చర్చ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎల్లుండి చర్చ చేద్దాం. ఆ విధంగా ముందుకు వెళదాం. అంతకన్నా లోతుకు నేను వెళ్లదలుచుకోలేదు. ఉద్యోగాల గురించి కొన్ని విషయాలు చెప్పాను.

మైనారిటీలకు, ఎస్.టి. లకు 12 శాతం రిజర్వేషన్ అని మా ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పాము. అంతకన్నా ముందు ఉద్యమ సమయంలో చెప్పాము. వంద శాతం మేము దానికి కట్టుబడి ఉంటాము. దాని మీద ఎవరికి ఎలాంటి అనుమానం వద్దు. రెండింటికి సంబంధించి కమిటీలు కూడా వేశాము. కమిటీలు వేస్తే కావాల్సిందేమిటంటే, అసదుద్దీన్ ఒవైసీ గారు ఒక సందర్భంలో నన్ను కలిసి రిక్వెస్ట్ చేసిందేమిటంటే ఇమ్‌ప్రగ్నబుల్ డాటా ఉండాలి. ఎందుకంటే రేపు మనల్ని ఎవరూ కూడా క్వశ్చన్ చేసే విధంగా ఉండకూడదు. మీరు ఇంకొక రెండు నెలలు సమయం ఎక్కువ తీసుకోండి కాని డాటా సమకూర్చండి. ఆల్ ఇండియా సర్వీస్‌లో పని చేసి రిటైర్డ్ అయిన ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఆమేథ్ గారిని కొత్తగా తీసుకొని, ఆ డాటా ఎక్కడైతే కలెక్ట్ చేశారో ముంబయి, మహారాష్ట్రలో గాని, ఆల్ ఇండియాలో గాని, అదే మాడల్‌లో చేయమని చెప్పాము. ఎందుకంటే మహారాష్ట్రలో చేసిన డాటాను మహారాష్ట్ర హైకోర్టు కూడా సమర్థించింది. కాబట్టి అదే పద్ధతిలో డాటాను చేస్తే హైకోర్టు కూడా ప్రశంసించాలి. కాబట్టి ఆ డాటా కలెక్షన్ ఇప్పుడు జరుగుతోంది. నాకు తెలిసి ఇంకొక రెండు నెలల్లో అది పూర్తవుతుంది.

ఎస్.టి. ల కోసం చెల్లప్ప కమిటీ మీద ఉన్నది. మైనారిటీల కోసం సుధీర్ కమిటీ ఉన్నది. నేను ఒకటే మాట మనవి చేస్తున్నాను. ఏ సభ్యులకు కూడా అనుమానం అక్కరలేదు. మనం ఎస్.టి. లకు, మైనారిటీలకు 12 శాతం ఏదైతే రిజర్వేషన్ ప్రతిపాదించామో అది ఖచ్చితంగా వచ్చి తీరాలి. 9వ షెడ్యూల్ లో పెట్టి తమిళనాడుకు

ఏవిధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిందో మనకు కూడా ఇవ్వాలి. కావున ఆ రిపోర్ట్ రాగానే ఆ సమయానికి అసెంబ్లీ సమావేశంలో లేకపోయినా గవర్నరు గారి అనుమతి, తమరి అనుమతి తీసుకొని శాసనసభ యొక్క ప్రత్యేక సమావేశానికి పిలిచి అందరం కలిసి యునానిమస్‌గా దీనికి సంబంధించిన తీర్మానాన్ని పాస్ చేద్దాము. యునానిమస్‌గా అందరం కలిసి ఒక డెలిగేషన్‌గా భారత ప్రధాని మంత్రి గారి దగ్గరకు వెళ్లి రిప్రజెంటేషన్ ఇద్దాం. భారత లోక్‌సభ స్పీకర్ గారికి కూడా ఇద్దాము. ఆ విధంగా మన ప్రయత్నం చేద్దాం అందులో ఎవరికి కూడా అనుమానం లేదని నేను మనవి చేస్తున్నాను.

రిపీటడ్‌గా వేరే విషయాలు అన్నీ చెప్పారు. విద్య మీద నేడు పెద్దగా చెప్పదలుచుకోలేదు. కారణం ఏమంటే మొన్న ఆర్థిక శాఖ మంత్రి గారు సమాధానం చెప్పారు. దాని మీద ప్రత్యేకమైన చర్చ కూడా ఉంది. వేరే ప్రత్యేక విషయాలు సభ్యులు అడగలేదు. స్పెషల్‌గా ఇందులో ఏమి లేవు.

ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు కరువు మండలాల పరిణామం మీద చెప్పారు. వారు చెప్పడంలో తప్పు లేదు. వారు పి.సి.సి. ప్రెసిడెంట్‌గా ఉన్నారు కాబట్టి వివిధ జిల్లాల నుంచి కానీ, పార్టీ కార్యకర్తల నుంచి కాని వారికి అందే సమాచారం వారు సభ దృష్టికి తెచ్చారు. ఎక్కువ మండలాలను ప్రకటించమన్నారు. నేనొకటే మాట మనవి చేస్తున్నాను. మనం అనేక సందర్భాలలో అనేక కరువులను చూశాము. ఎప్పుడు కూడా జరుగుతున్న తంతు ఏమిటంటే, కరువుని మనం ఒక రకంగా గుర్తిస్తాము. కేంద్రం గైడ్‌లైన్ మరొకటిగా ఉంటాయి. ఈ గైడ్‌లైన్‌లో ఫిట్ ఇన్ అయితే పంపండి మేము మీకు సహాయం చేస్తాం అని కేంద్రం అంటుంది. సెంట్రల్ కమిటీ ఒకటి పంపిస్తారు. వాళ్లు వచ్చి తిరుగుతారు. ఎగ్జామిన్ చేస్తారు. ఈ గైడ్‌లైన్‌లో ఉంటే ఉన్నాదంటారు లేకపోతే లేదంటారు. మనంతట మనం సంతోషంగా ప్రకటించుకున్నంత మాత్రాన వచ్చేదేమి లేదు.

నీటి పారుదల రంగంలో చక్కటి మార్పులు తెచ్చి చక్కగా నీళ్లు తెచ్చుకునే ప్రయత్నం మనం చేస్తున్నాము. ఆ నీళ్లు తెచ్చుకున్న రోజే ఈ కరువు పీడ పోతుందే గానీ, ఈ మండలాలు ప్రకటిస్తేనో, ఇంకొకటి ప్రకటిస్తేనో పోదు. నేను సిన్సియర్‌గా మనవి చేసేదేమిటంటే రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించినా, ప్రకటించకపోయినా మంచి నీళ్ల కోసం సమస్య ఎక్కడ ఉన్నా ఈ మండలం ఆ మండలం అనకుండా ఆదుకోమని చెప్పాము. రూ.300 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. అవసరమైతే ఇంకో రూ. 300 కోట్లు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.

ప్రకటిత మండలాలలో ఇన్‌పుట్ సబ్సిడీ కూడా రైతులకు ఖచ్చితంగా అందచేస్తాం. మాట్లాడ్డంలో కూడా ఉంటుంది. మనం రూ.3,000 కోట్లు కావాలని పంపించాము. కేంద్రం ప్రకటించిదిది రూ. 780 కోట్లు. ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రాలేదు. కాగితం పంపించారు కాని డబ్బులు పంపలేదు. రేపు ఎల్లుండిలో ఏమన్నా వస్తాయేమో చూడాలి. అవి వస్తే గనుక రాష్ట్ర ప్రభుత్వం వాటికి కొన్ని జోడించి ఖచ్చితంగా రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీని ఖరీఫ్ కు ముందే అందించే ప్రయత్నం చేస్తుంది. మంచి నీటి విషయంలో ఎక్కడ సమస్య ఉన్నా ప్రభుత్వం ఎంత ఖర్చు అయినా భరిస్తుంది. వెనుకాడదు. అందుకు అన్ని చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ గురించి నేను మొన్ననే చెప్పాను. బకాయిలు ఉన్న మాట వాస్తవం. ఈ బకాయిలనేవి మాకు పరంపరగా వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి వారసత్వంగా వచ్చాయి. కాబట్టి ఈ సంవత్సరంది వచ్చే సంవత్సరం, వచ్చే సంవత్సరంది ఆపై వచ్చే సంవత్సరానికి అలా ముందుకు వెళుతున్నాయి. ఈ మధ్య బడ్జెట్ రిలీజ్ చేసినపుడు నేను ఫైనాన్స్ సెక్రటరీ గారిని ప్రత్యేకంగా కోరడం జరిగింది. ఎక్కడో ఒక దగ్గర క్లీన్–అప్ చేయకపోతే మనం ఇబ్బందుల పాలవుతాము. ఇది కరెక్ట్ కాదు. ఫైనాన్స్ కన్ఫ్యూజన్‌లు ఉంటాయి. ఈ కన్ఫ్యూజన్‌లు ఉండకూడదని చెప్పాము. ప్రయత్నం మొదలైంది. ఏదో ఒక ప్రయత్నం చేసి ముందు నేను అసెంబ్లీ కి కమిట్ చేసినట్టుగా ఏప్రిల్ నెలాఖరు వరకు ఖచ్చితంగా ఆ ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ బకాయిలు జీరో డౌన్ చేసి, ఏదో ఒక ప్రయత్నం చేసి ప్రతి నెల లేదా ప్రతి మూడు నెలలకొకసారి సొమ్ము వెళ్లే విధంగా, వాళ్లకు ఇబ్బంది లేకుండా చేస్తామని నేను మనవి చేస్తున్నాను.

మైనారిటీలకు సంబంధించి మిత్రులు అక్బరుద్దీన్ ఒవైసీ గారు చెప్పారు. ప్రభుత్వం యొక్క పరిస్థితిని గురించి కూడా వారు చెప్పారు. అధికార పక్షం కన్నా చాలా గొప్పగా చెప్పారు. వారికి నేను థాంక్స్ కూడా చెబుతున్నాను. లెక్కలన్నీ కూడా తీసి చెప్పారు. ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ సభ ముందు పెట్టారు. వారికి మరొకసారి థాంక్స్ చెబుతున్నాను. వారు చెప్పిన కొన్ని విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. ఆస్తి చాలా ఉండేది కాని దురదృష్టం కొద్ది పోయింది. ఉన్న దాన్ని నిలబెట్టుకోవాలి, కాపాడుకోవాలి. పోయిన దాన్ని ఎలా రాబట్టుకోవాలో దాన్ని రాబట్టుకునే ప్రయత్నం చేయాలి.

హుసేని షా వలీ దర్గా భూములు గాని ఇతరత్రా దర్గా భూములు గాని వక్ఫ్ భూములు గాని ఏవైతే ఇచ్చారో వాటిల్లో మిగిలిన

భూములను వక్ఫ్ బోర్డ్‌కు సరండర్ చేయండని చెప్పారు. త్వరలోనే తప్పకుండా సమావేశానికి పిలుస్తాము. ఎవరికి ఇవ్వకుండా ఉండి వివాదాలు లేకుండా ఉన్నటువంటి భూములను తీసుకొని వక్ఫ్ కు స్వాధీనం చేస్తామని మనవి చేస్తున్నాను.

ఏ కంపెనీలకైతే భూములు ఇచ్చారో ఆ కంపెనీలు ఇచ్చే డబ్బులు ఖచ్చితంగా వక్ఫ్ బోర్డ్‌కే రావాలి. అలా వస్తే మనం మైనారిటి వెల్ఫేర్‌లో చాలా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి వాళ్ల అభివృద్ధి కోసం నేను ఖచ్చితంగా ప్రయత్నం చేస్తాను.

నిన్నటి వరకు పరిస్థితి ఒకరకంగా ఉండేది. ఉండాల్సినంత పట్టుదల మన ప్రభుత్వానికి లేదు. మొదటి సంవత్సరం గందరగోళం, రెండవ సంవత్సరం అంటే 2015-16 లో ప్రాతిపదిక లేదు. ఇప్పటి ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణంగా ప్రయాణం చేసింది. మన అప్పులేంటి రాబడులేంటి సెంట్రల్ డెవల్యూషన్ ఏంటి, సెంట్రల్ గవర్నమెంట్ బిహేవియర్ ఎలా ఉంది ఇవన్నీ కూడా మనకు తెలిసాయి.

**6.10 సా.** సెంట్రల్ గవర్నమెంట్ మనతో పాటు కొత్తగా అధికారంలోకి వచ్చింది. కొన్ని కొత్త స్కీమ్స్ పెట్టారు, కొన్ని కొత్త స్కీమ్స్ తీసివేశారు. రకరకాలుగా జరిగింది. వారికి కూడా క్లారిటీ వచ్చింది. సెంట్రల్ నుండి ఎంత వస్తుంది, మన ఆదాయం ఎంత, మన అప్పుల పరిమితి ఎంత అనే వివరాలన్నీ వచ్చాయి. గౌరవ శాసనసభ్యులు ఎస్‌సి, ఎస్‌టిల గురించి చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ యాక్టివిటీలో today, we are no .1 in the Country, చాలా సందర్భాలలో చాల ప్రభుత్వాలు పొగిడాయి, మీరెలా చేయగలుగుతున్నారని అడిగారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వెల్ఫేర్ మీద మీరు కేటాయించింది ఎక్కువ, చేసింది తక్కువని కొంతమంది సభ్యులు అన్నారు. కేటాయింపులు ఎలా ఉన్నాయో సంఖ్య ఉంది. కాని డబ్బు ఖర్చు అయింది మాత్రం చెబుతాను. 2012-13లో రూ.4050 కోట్లు ఖర్చు అయ్యాయి, 2013-14లో రూ. 4091 కోట్లు, 2014-15లో రూ. 4432 కోట్లు,2015-16లో రూ.11392 కోట్లు వరుసగా ఖర్చు అయ్యాయి. 2016-17లో రూ.16160 కోట్లు అంచనా వేయడం జరిగింది.

నేను ముందే చెప్పాను, బడ్జెట్ అనేది ప్రణాళికా పద్దు , అది మొత్తం రీచ్ కాదు. ఎప్పుడో ఒకసందర్భంలో నేను పరిశీలన చేశాను. ఒక సంవత్సరం కాంగ్రెస్ 88 శాతం వరకు తీసుకుపోగలిగింది. ఒక సంవత్సరం 61 శాతం వద్దనే ఉంది. ఇంకో సంవత్సరం 70 ప్లస్‌లో ఉంది. అలా రకరకాల పద్ధతుల్లో, ఒక్కో సంవత్సరం ఒక్కోలా ఉంటాయి. రకరకాల పద్ధతులలో ఆ సంవత్సరం ఉండే ట్రెండ్సు మీద రాష్ట్రప్రభుత్వం ఆధారపడి ఉంటుంది. అల్టిమేట్‌గా పది సంవత్సరాలు చూస్తే 79.52 శాతం కాంగ్రెస్ గవర్నమెంట్‌లో ఉంటే, మనం పోయిన సంవత్సరం అంతకన్నా బెటర్ పర్‌ఫార్మెన్స్ ఇచ్చాము. 80.33 శాతంగా మన తెలంగాణలో ఉన్నాము. బ్యాడ్ పర్‌ఫార్మెన్స్ కాదని తెలుస్తుంది. ఇవి బడ్జెట్‌లో ఉండే లెక్కలు. ప్రతిపాదించిన బడ్జెట్ రీచ్ కాకపోవచ్చు. కాని ప్రభుత్వం మీద బాధ్యత ఉంటుంది. రూ.4వేల కోట్ల ఏరియర్స్ కమర్షియల్ టాక్స్‌కు సంబంధించి ఉన్నాయి. పెట్టకపోతే ఆడిట్ అబ్జక్షన్ వస్తుంది. రావలసిన పద్దును చూపెట్టవలసిన అక్కర ఉంటుంది. ఎఫ్ఆర్‌బిఎమ్ గురించి చాలాసార్లు చెప్పాను. గతంలో ప్రధానమంత్రిగారి వద్దకు వెళ్లినప్పుడు, అయ్యా మీరు చెప్పిన నీతి ఆయోగ్ మీటింగ్‌లో

راجیوں کے پاس سنسادھن زیادہ ہوں تو وکاس زیادہ ہوسکتا ہے۔

ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా రికమండ్ చేసింది. గుజరాత్‌కు, తెలంగాణకు .5 శాతం ఎక్కువ ఉంది, మాకు ఎందుకివ్వరని అడిగాను. ఆలోచిస్తున్నామని తప్పకుండా నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రధానమంత్రిగారికి చెప్పాను.

آج میں آپ کو جو دے رہا ہوں، وہ چھٹی بار دے رہا ہوں، اگلی بار نہیں دوں گا۔

ఇంకా నిరాశ అయి పోయి ఇంకెన్ని సార్లు ఇస్తామని కూడా చెప్పాను. ఆర్థిక మంత్రిగారికి కూడా చెప్పాను, ఫోనులో కూడా చెప్పాను, ఢిల్లీ వెళ్లినప్పుడు చెప్పాను. మన ఆర్థిక మంత్రిగారు ఢిల్లీ వెళ్లినప్పుడు గట్టిగా ఫైట్ చేసి రావడం జరిగింది. సెంట్రల్ ఫైనాన్స్ సెక్రటరీగారు చెప్పారు, ఒక కమిటీ వేశారు, షార్ట్ పీరియడ్‌లో దీని మీద వస్తదని చెబుతున్నారు. మనం ఆశించాము, మనిషి ఆశాజీవి తప్పకుండా ఆశిస్తాము. కేంద్రంలో ఉన్నది మన దేశ ప్రభుత్వమే కాబట్టి కన్సిడర్ చేస్తే ఆటోమేటిక్‌గా రూ.1000కోట్లు కలిసి వస్తాయి. ఇంకో రూ.3000 కోట్లు ఎక్కువ ఖర్చు పెట్టడానికి వీలవుతుంది. రూ.4వేల కోట్లు ఏరియర్స్, రూ.3వేల కోట్లు ఎక్కువ ఉంటుంది. కొంత మేరకు మనం కాపాడుకోలేకుండా కబ్జాల పాలయి అన్యాక్రాంతం అయిన భూములు అమ్మిన డబ్బులు వస్తే, కాపాడ లేక కోర్టు లిటిగేషన్‌లో గందరగోళంలో ఉన్న భూములు కాని, ల్యాండ్ సేల్ చేసే కొంత కలిసి వస్తుందని ఉద్దేశ్యంతో పెట్టాము. మీరు అలాగే పెట్టారు, మేము కూడా అలాగే పెట్టాము. ఉత్తమ్ కుమార్‌గారు ఒక మాట అన్నారు. మేము ఆ రోజు భూములమ్మితే వ్యతిరేకించామని అన్నారు. అక్బర్‌గారు మేము ఎందుకు అపోజ్ చేశామో చెప్పారు.

ఇక్కడ భూములు అమ్మి ఆంధ్రలో ఖర్చు పెట్టారు. ఈ రోజు మన భూములు అమ్మి మనకు పెడితే తప్పు లేదు, కాని ఇక్కడ అమ్మి ఆ పైసలు విశాఖ పట్టణం, విజయవాడ తీసుకుపోతే ఆరోజు వద్దని చెప్పాము. రుజువులతో సహా చూపించాము. Yes, ఇక్కడి డబ్బు అక్కడికి తరలించారని వ్యతిరేకించాము. భూములు అమ్మనే వద్దని అసలు వ్యతిరేకించలేదు. అమ్మాలి, ప్రజా అవసరాల కోసం వినియోగించుకోవాలి, ఆ విజ్ఞత ప్రభుత్వానికి ఉంది. ఆ విధంగానే ప్రయత్నం చేస్తాము.

మిగతా మిత్రులు చాలా విషయాలు చెప్పారు. రుబాత్ గురించి చెప్పారు. రుబాత్ ఉంది. ఈ మధ్యనే సౌదీ అంబాసిడర్‌తో మన డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మహమూద్ అలీగారు మాట్లాడారు. ఒకసారి డెలిగేషన్ పంపిద్దాము. సౌదీ కింగ్‌తో మాట్లాడుదాము, మనకు కంపెన్సేషన్ రావలసిన అవసరం ఉంది . బిలియన్స్ ఆఫ్ డాలర్స్ అని అన్నారు కరక్టే. తెలంగాణ ప్రభుత్వం డెలిగేషన్‌ను మక్కాకు పంపిస్తామని మనవి చేస్తున్నాను. ఓల్డ్ సిటీలో కాలేజీలో బిల్డింగ్స్ కట్టడానికి రూ.25 కోట్లు చాలన్నారు, ఇంకా నాలుగు కోట్లు ఎక్కువైనా కాలేజీ బిల్డింగుకు నిధులు మంజూరు చేస్తామని ఒవైసీగారికి మనవి చేస్తున్నాను. రేవంత్ రెడ్డిగారు ఒక మాట చెప్పారు. పాత ప్రాజెక్టులు తక్కువ డబ్బుతో పూర్తి అయి సత్వర ఫలితాలు వస్తాయని అన్నారు. డెఫినెట్‌గా Government is fully aware of that and fully conscious of that.

కొత్త ప్రాజెక్టులను వేటిని తలపెట్టామో రెండు, మూడు, నాలుగైదు సంవత్సరాలు పట్టవచ్చు. పాత ప్రాజెక్టులకు డబ్బులు పెడితే వెంటనే పూర్తి అయ్యే అవకాశం ఉంది. on going స్కీమ్స్ చాలా వరకు పాలమూరు జిల్లాలో ఉన్న వాటి కోసం అందరూ ప్రయత్నం చేశారు. చిన్నారెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం గురించి వారు కూడ ఆ ప్రయత్నం చేశారు. అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తేనే ఒక కొలిక్కి వచ్చింది. ఇంకా కొద్దిపాటి డబ్బుతో కంప్లీట్ కాబోతుంది. నాకున్న సమాచారం ప్రకారం ఈ సీజన్‌కే అందేటట్టు కల్వకుర్తి కూడా పూర్తి అయ్యే పరిస్థితి ఉంది. నెట్టెంపాడు, బీమా కూడా పూర్తి అయ్యే పరిస్థితి ఉంది. వీటికి కూడా వచ్చే అవకాశం ఉంది. అధికారులకు కూడా చెప్పాము. ఎట్టి పరిస్థితులలో అది కంప్లీట్ అవ్వాలని చెప్పాం . దాని గురించి ఎవరూ ఇబ్బంది పడవలసిన అవసరం లేదు. ఆల్‌రెడీ ఇన్వెస్ట్‌మెంట్ చేశాము కాబట్టి కొంత ఇన్వెస్ట్ చేస్తే ఫలితం దక్కుతుంది కాబట్టి వాటిని పూర్తి అయ్యేలా చేద్దాం అందులో అనుమానం లేదు.

మూడెకరాల భూమికి సంబంధించి కొంతమంది మిత్రులు భట్టిగారు మాట్లాడితే నేను ఇంటర్వీన్ అయి కూడా చెప్పాను. దళితులకు గతంలో ఇవ్వబడ్డ భూమి, అన్‌సైంటిఫిక్ అసైన్‌మెంట్ జరిగింది. అది ఎకానామిక్ యూనిట్ కోసం కాలేకపోయింది. కాబట్టి దానిని అంతా కన్సాలిడేట్ చేయడం, ఎంత భూమి దళితుల ఆధీనంలో ఉంది, అసైన్డ్ భూమి ఎంత భూమి పరాధీనమైందనే లెక్కలన్నీ తీయమని చెప్పాము. దానిలో రేమండ్ పీటర్‌గారు, సిసిఎల్‌ఏగారు తీవ్రమైన కసరత్తులు చేస్తున్నారు. కాబట్టి ఆ లెక్కలు జరిగేవి జరుగుతాయి. వాటిని ఏ విధంగా చేయాలో చేద్దాము. ఇదే సమయంలో ఎవరైతే అమెరికాలో సెటిల్ అయ్యారో, అలాగే హైదరాబాదులో సెటిల్ అయ్యారో వారికి ఒక మెసేజ్ ఇచ్చాము. వారు ఎలాగు దున్నించలేరు కాబట్టి ప్రభుత్వంలో ఒక ప్రోగ్రామ్ ఉంది. దానిని దళితులకు, గిరిజనులకు ప్రభుత్వం కొనిచ్చే ప్రయత్నం చేస్తామని చెప్పాము. ఇప్పటి వరకు రెండు వేల పైచిలుకు కుటుంబాలకు ఆ భూములు కొనివ్వడం జరిగింది. అది మొత్తం ఈ టర్మ్‌లోనే మొత్తం దళితులకు కొనిస్తామని అన్నట్టు, దానికి ఎన్ని లక్షల కోట్లవుతాయని లెక్కలు చెబుతున్నారు. అది కరెక్ట్ కాదు, ఆల్‌రెడీ అసైన్ చేసిన భూములను ఏమి చేయాలో ఆలోచిస్తూ కమతాల ఏకీకరణ చేస్తూ వారికి దానిలో రెండు మూడు రకాలుగా ఉంది. ఒకతనికి ఎకరన్నర ఉంది, ఇంకొక ఎకరన్నర కొనిస్తే మూడెకరాలు అవుతుంది, ఒకతనికి రెండు ఎకరాలుంటే ఒక ఎకరం కొనిస్తే మూడు ఎకరాలు అవుతుంది. ఇది మొట్టమొదలు మొదలు పెట్టినప్పుడు టోటల్‌గా ల్యాండ్ లెస్ ఉన్న వారికి మూడు ఎకరాలు ఇవ్వమని చెప్పాము, ఇచ్చాము, వాళ్లు చాలా సంతోషంగా ఉన్నారు, వారికి పెట్టుబడులు కూడా ఇస్తున్నాము. ఈ ప్రోగ్రామ్‌ను ఇంకింత స్పీడ్ పెంచడానికి ఈ సంవత్సరం కృషి చేస్తాము. నేను మా దళిత గౌరవ శాసనసభ్యులకు మనవి చేసేదేమంటే ఇంతకు ముందు మనం కమిటీలు వేసుకోలేదు, ఈ హౌస్ సందర్భంగా ఎస్‌టి కమిటీ, ఎస్‌సి కమిటీ, మైనారిటీ కమిటీ, బిసి కమిటీ అని వేసుకున్నాము. సభ్యులు దయచేసి ఫ్రీక్వెంట్‌గా మీటింగ్ పెట్టండి. నిధులు సక్రమంగా ఖర్చు అయ్యే ప్రయత్నం సీరియస్‌గా చేద్దాము. ఈ సంవత్సరం తప్పకుండా ఏమి చేయాలనే అవగాహన ఉంది. మంచి పర్సెంటేజ్‌కు పోతాము. సరే, అనుమానం ఉండే వారికి ఉండవచ్చు. కాని ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. అధికారంలో ఉన్న ప్రభుత్వం యొక్క విధి. కాబట్టి ఈ మూడెకరాల భూమి ఎక్కువ మందికి ఇచ్చే ప్రయత్నం చేద్దాము. ఒకతనికి ఎకరన్నర ఉన్నవారికి ఇంకొక ఎకరన్నర కొనిద్దాము, ఒకతనికి రెండు ఎకరాలున్న వారికి ఒక ఎకరం కొనిస్తే మూడు

ఎకరాలు అవుతుంది. అసలు భూమి లేని వారికి మూడెకరాలు కొనిద్దాము.

6.20 సా. భూమి ఎక్కడెక్కడ ఎట్లా లభిస్తే, ఆ ప్రకారం కొనిస్తాము. దీనిని విమర్శించే బదులు, మీ నియోజకవర్గాలకు సంబంధించి, ఎవరైతే విదేశాలలో సెటిల్ అయ్యారో, ఎవరైతే హైదరాబాదులో సెటిల్ అయ్యారో, వారిని కన్విన్స్ చెయ్యండి, Government will buy it and distribute among the daliths and STs. అందులో అనుమానం లేదు. అదే విధంగా అంబేద్కర్ జయంతి గురించి మిత్రులు చెప్పారు. ఇంతకు ముందే ఎస్.సి మినిస్టర్ గారితో నేను నా ఛాంబర్‌లో చర్చ కూడా చేశాను. రాబోయే అంబేద్కర్ జయంతి 125వ జయంతి అధ్యక్షా. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తుంది. మనం కూడా ఒక నిర్ణయం తీసుకున్నాము. ఈసారి అంబేద్కర్ గారి 125 వ జన్మదినాన్ని ఎంత డబ్బైనా సరే, ప్రతి ఊరూ, ప్రతి వాడలో జరిగే విధంగా చేసుకుందాము. ట్యాంక్ బండ్ కింద గతంలో కట్టిన అంబేద్కర్ భవన్ శిథిలావస్థలో ఉంది. అది ఉపయోగంగా లేదు. దానిని డెమోలిష్‌చేసి, సైజుబుల్ డబ్బు పెట్టుకొని ముందుకు వెళ్దాము. ఎస్.సి శాఖ మినిస్టర్, ఎస్.సి కమిటీ ఛైర్మన్ సమావేశమై ఈ విషయంలో ఒక కార్యక్రమాన్ని డ్రాఫ్ట్ చేస్తే బాగుంటుంది. ఆ విధంగా అంబేద్కర్ గారి 125వ జయంతిని ఎట్లా చేద్దామని చెబితే ఆ ప్రకారం ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుంది. ఆ పాత బిల్డింగ్‌ని తీసేసి దాని స్థానంలో మల్టీ స్టోరీడ్ బిల్డింగ్ కట్టినట్లయితే పిల్లలకు బాగా ఉపయోగపడుతుంది, ఆయా వర్గాలకు బాగా ఉపయోగపడుతుంది. దాని గురించి మినిస్టర్ గారు, ఎస్.సి కమిటీ ఛైర్మన్ గారు ఆలోచించాలి. మీరు ఏమి చెప్పినా సరే, ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉంది. సున్నం రాజయ్య గారు చాలా చెప్పారు, వారు సమ్మెలను గురించి వెతుకుతున్నారు. కార్మికుల సమ్మె అని, ఆ సమ్మె అని మొత్తం లిస్ట్ అంతా చదివారు. కొన్ని ఆచరణ సాధ్యమయ్యేవి ఉంటాయి, కొన్ని ఆచరణ సాధ్యం కానివి ఉంటాయి. వీలైనంతవరకూ వారు చెప్పినవన్నీ ప్రయత్నం చేస్తాము. ఒక శుభవార్త చెప్పాలి. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు అన్నారు. ఫలానా ఎం.పీ గారు ఉత్తరం రాశారు అన్నారు. కార్యక్రమాన్ని నిరోధించే విధంగా మన చర్యలు ఉండకూడదని నా రిక్వెస్ట్. రకరకాల ప్రయత్నాలు జరిగాయి. పాలమూరు ఎత్తిపోతల పథకం మంచి సదుద్దేశ్యంతో తీసుకోవడం జరిగింది. అది కరవు జిల్లా. కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా పోను, జూరాల ఆయాకట్టు పోను, మిగిలిన ఏరియాస్ అంటే పైన ఉన్నటువంటి కొడంగల్, నారాయణ్‌పేటలతోపాటు, క్రింద ఉన్నటువంటి ఇతర ఏరియాస్‌కి నీళ్లు రావాలి. కల్వకుర్తి కాకుండా మహబూబ్‌నగర్, షాద్‌నగర్, జడ్చర్ల నియోజకవర్గాలలో నాన్ కవరేజ్ ఏరియాస్‌లో నీళ్లు రావాలని మంచి సదుద్దేశంతో పెట్టుకున్నాము. దాని మీద కూడా పిల్ వేశారు. ఇది చాలా దుర్మార్గం. విభేధం ఉంటే మాట్లాడండి, చర్చించండి. ఏదో రూపంలో స్టేలు తెచ్చి అభివృద్ధిని అడ్డుకుంటామంటే వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నాను. ఆ పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేసిన పెద్దమనిషికి మంచి సమాధానం హైకోర్టులో దొరికింది. దాన్ని హైకోర్టు డిస్‌మిస్ చేసింది. హైకోర్టు జడ్జి సీరియస్ కామెంట్ కూడా చేశారు. We understand that there is no Public Interest in this litigation and we also know what interest it is. ఇది హైకోర్టు జడ్జి గారు చేసిన కామెంట్. బెంచ్ మీద కోర్టు హాల్‌లో చేశారు. ఇప్పటికైనా ఈ పిచ్చి ప్రయత్నాలు చేసే వారు బుద్ధి తెచ్చుకొని రాష్ట్రప్రగతికి దోహదపడమని చెబుతున్నాను. మన ప్రగతిని మనం అడ్డుకోవడం కరెక్ట్ కాదు. డిపార్ట్‌మెంట్స్ పరంగా మనం అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాము. ఇవన్నీ చదవాలంటే చాలా ఉన్నాయి. నేను వాటి గురించి చెప్పదలుచుకోలేదు, చెప్పి చెప్పి పాతవైపోయాయి. కళ్యాణ లక్ష్మి, ఆరోగ్య లక్ష్మి అన్నీ చెప్పారు. రెండు, మూడు విషయాలు చెబుతాను. ఎవరికీ డౌట్ అవసరం లేదు. ఇంతకు ముందు తీసుకున్న రూ.3400 కోట్ల రూపాయలు ఈ సంవత్సరమే తీసుకున్న రూ. 12000 కోట్లు వెరసి రూ. 15000 కోట్లతో రెండు లక్షల అరవై వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఈ సంవత్సరం నిర్మించి చూపిస్తాము. ప్రజలకు అందించి చూపిస్తాము. 100% we will built these houses and we will prove our ability. మిషన్ భగీరథకు సంబంధించి ఎవరు ఎన్ని ఆటంకాలు చేసినా, వంద శాతం దాన్ని ఇంప్లిమెంట్ చేస్తాము. ఎన్ని ఆటంకాలనైనా అధిగమిస్తాము. ప్రతి ఇంటికి ప్రజల పైన భారం వెయ్యకుండా గవర్నమెంట్ భరించి ప్రతి ఇంట్లో నల్లా ఫిట్ చేసి నీళ్లు అందిస్తామని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా రాబోయే అయిదు సంవత్సరాలలో కోటి ఎకరాలలో నీళ్లు పారించి చూపిస్తామని మనవిచేస్తున్నాను. తెలంగాణలో జనరేటర్స్, ఇన్వెర్టర్స్, స్టెబిలైజర్స్ కాలం చెల్లిపోయింది. కచ్చితంగా మేము చెప్పిన మేరకు, క్వాలిటీ పవర్ సప్లైను అద్భుతంగా ఇచ్చి చూపిస్తాము. ఇంకొకటి కూడా చెబుతున్నాను. మీకు తెలియనివి కొన్ని ఉన్నాయి. హైదరాబాద్ నగరం విశ్వ నగరం కావాలి. డెఫినెట్‌గా కావాలి. ఒక రోజు, నేను ఉద్యమంలో సందర్భంలో ఎందుకో ఢిల్లీకి వెళ్లాను. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. నేను ఢిల్లీ వెళ్లి రిటన్ వచ్చాను. నా ఫ్రెండ్ నాతో హైదరాబాద్ వచ్చాడు.

అప్పుడు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ఇంకా ఇనాగరేట్ కాలేదు, బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లోనే దిగాము. ఫ్లైట్ ల్యాండ్ అయిన తరువాత పెద్ద వర్షం స్టార్ట్ అయ్యింది. బేగంపేట దగ్గర సీయం ఇల్లు ఉన్న చోట, కార్లోకి నీళ్లు వచ్చే అంతగా వాటర్ stagnate అయ్యింది. ఢిల్లీ నుండి వచ్చిన మిత్రుడు నన్ను అడిగాడు, ఏమయ్యా ఇంత పెద్ద హైటెక్ స్టేట్ అంటారు, ఇట్లా ఉందేంటి కథ అన్నారు. నీకు తెలియదు మై డియర్ ఫ్రెండ్, వర్షాకాలం వస్తే మా దగ్గర కార్లనీ బోట్స్ అయిపోతాయి, that is what we are hi-tech అని నవ్వుకుంటూ చెప్పాను. నేను ముఖ్యమంత్రిగా జూన్, 2వ తేదీన ప్రమాణస్వీకారం చేశాను. నేను లోతట్టు ప్రాంతాలకు నీళ్లు వెళ్లకుండా, అసెంబ్లీ ముందు, రాజ్‌భవన్ ముందు, ముఖ్యమంత్రి గారి ఇంటి ముందు నీళ్లు stagnate కాకుండా ఈ పాయింట్స్ దగ్గర అయినా క్లియర్ చేయగలుగుతామేమో అని ఆశతో జీహెచ్‌ఎంసీ అధికారులను పిలిచి మాట్లాడాను. వారు చెప్పింది విని బాధ కలిగింది, ఆశ్చర్యం కలిగింది. ఏమిటయ్యా ఈ పరిస్థితి అంటే, సార్ ఇట్లా మూడు దిక్కులూ తియ్యాలంటే తియ్యలేము, సాధ్యం కాదు అన్నారు. హైదరాబాదులో ఉన్నటువంటి స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ అన్నీ అన్యాక్రాంతం అయ్యాయి. చోక్ చేసి పడేశారు. అవన్నీ తీసి క్లీన్ చేస్తే కాని మీరనుకున్నటువంటి క్లీన్ హైదరాబాద్ రాదు అన్నారు. ఏమి చేశారు, విచారణ జరిపారా అని అంటే, ఆయన ఏమి చెప్పాడంటే, ఒక చుక్క కూడా రోడ్డు మీద ఆగకుండా ఉండాలి అని అంటే, లోతట్టు ప్రాంతాలలోని ఇళ్లలోకి ఒక చుక్క నీరు కూడా వెళ్లకూడదంటే దానికి పెట్టవలసిన ఖర్చు పదకొండు వేల కోట్ల రూపాయలు అని అన్నారు. ఈ నగరం, ఆ నగరం, పెట్టుబడులు రావాలి, ఆహా, ఓహో, అంటే అసలు కథ ఇలా ఉంది. ఊపర్ శేర్వాణి, అందర్ పరేషాణి. ఇవన్నీ కావాలి, పోని అట్లా ఉంచుదామా అంటే ఉండకూడదు. ఫేజ్డ్‌మ్యానర్‌లో అయినా వాటిని క్లియర్ చెయ్యాలి. మురుగు నీళ్లు, మంచి నీళ్లు కలిసే వస్తున్నాయని చింతల రాంచంద్రారెడ్డి గారు అన్నారు. ఇవన్నీ కావాలి. అది పోవాలి, పోవాలంటే డబ్బులు కావాలి. శివారు మునిసిపాలిటీలలో నీళ్లు లేవు. ఈ మధ్య హడ్కో నుండి రెండు వేల కోట్ల రూపాయలు తీసుకున్నాము. చాలా వేగంగా పనులు జరుగుతున్నాయి. పెట్టుబడులు పెట్టాలి. ఏం పెట్టవద్దు, అప్పు తేవద్దు అంటే ఎట్లా? తెలంగాణలో ఒక సామెత ఉంది. " గుమ్మి నిండా ఒడ్లు ఉండాలి, గూటమల్లే పిల్లలుండాలి అని", అది సాధ్యం అవుతుందా అధ్యక్షా, గుమ్మి ఖాళీ అయితే, గూటం లాగ పిల్లలుంటారు. అప్పో, సొప్పో తెచ్చి డబ్బులు తేకపోతే ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్కడ నుండి వస్తుంది ? డెఫినెట్‌గా తేవాలి. మన అవసరాలకు తేవలసి ఉంది. ఇంకొక మాట ఇక్కడ చెప్పాలి. అప్పు ఎవరో ఒకరు ఇస్తారు. జీకాన్, ప్రపంచ బ్యాంక్, నాబార్డ్, కమర్షియల్ బ్యాంక్ ఎవరో ఒకరు ఇస్తారు. ఎవరికి ఇస్తారు, పతారా ఉన్న వాడికి ఇస్తారు, దివాళా తీసే వాడికి ఇవ్వరు, అప్పు పుడుతుంది అంటే మన పతారా బాగుంది అని అర్థం. అప్పు ఇచ్చే వాడు చాలా చూస్తాడు. మన ఫైనాన్స్, లెక్కలు అన్నీ చూస్తారు. మన దగ్గరకి ఒక కంపెనీ నుండి ఒకాయన, వచ్చి, వెయ్యి కోట్ల రూపాయలు అప్పు ఇస్తామన్నారు. మీకు ఏమి కావాలంటే, మన ఫైనాన్స్, మన లెక్కలు అన్నీ అడిగాడు. మహాప్రభూ నీకు ఇన్ని పత్రాలిచ్చేబదులు అప్పు వద్దని పొమ్మని చెప్పాను. అంత శల్య పరీక్ష చేసి అప్పు ఇస్తారు. మళ్లీ మన డబ్బు మనకి వస్తుంది అంటేనే అప్పు దొరుకుతుంది. ఇర్కాన్ సంస్థ వాళ్లు మూడు వేల కోట్ల రూపాయలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఐఎల్‌ఎఫ్‌ఎస్ సంస్థ కూడా ఏడు వేల కోట్ల రూపాయలు ఇస్తామన్నారు. హైదరాబాద్ విశ్వనగరం అవ్వాలంటే లోతట్టు ప్రాంతాలలోకి నీళ్లు వెళ్లకుండా ఉండాలి, మురికి నీళ్లు మంచినీళ్లతో కలవకుండా వెళ్లాలి, డ్రింకింగ్ వాటర్ రిజర్వాయర్స్ రావాలి. ఇవన్నీ కావాలంటే గాలిలో అయిపోవు. తప్పకుండా కేంద్రప్రభుత్వం ఇస్తున్నది తీసుకోవాలి. అవసరమైన మేరకు అప్పులు తెచ్చుకోవాలి. ఆ ప్రకారం ముందుకు వెళ్లాలి. ఊరికే ఉండంటి అంటే అవ్వదు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి నేను సంతోషంగా సగర్వంగా ప్రకటిస్తున్నాను.

6.30 సా. మెడికల్ డిపార్టుమెంట్‌కి సంబంధించి నేను చాలా సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నాను. యువకుడు, హుషారైన లక్ష్మారెడ్డి గారు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నారు. వారు స్వయానా డాక్టరు కాబట్టి సదరు డిపార్టుమెంటును పటిష్టపర్చడానికి కొంత కృషి చేశారు. ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఉంటున్నాయి. ఈ మధ్యనే మన గవర్నర్ గారు గాంధీ ఆసుపత్రికి వెళ్లి పరిశీలించినప్పుడు ఇదేం ఆసుపత్రి, మెయింటెనెన్స్ ఈ విధంగా ఉన్నదేంటని ప్రశ్నించారు. ఇంతకు ముందు ఉన్న సిస్టం ప్రకారంగా ఆసుపత్రికి వెళ్లి అక్కడున్న బెడ్ మీద పడుకుంటే ఇంకేమైనా కొత్త బీమార్లు వస్తాయేమోనని భయపడే విధంగా ఆ బెడ్లు, బెడ్‌షీట్లు ఉంటాయి. గ్లూకోజు ఎక్కించే స్టాండ్లు తుప్పుబట్టి ఉంటాయి. అవి చూస్తేనే భయమేస్తుంది. నేను ఆ డిపార్టుమెంటును నిందించడం లేదు. గతంలో ఆ విధానాన్ని అవలంభించారు కాబట్టి అలా జరిగింది.

లక్ష్మారెడ్డి గారు మొత్తం పరిశోధన చేసి తెలుసుకున్న తరువాత మా దగ్గర రెవ్యూ మీటింగ్ పెట్టి మొత్తం డాక్టర్లను, సూపరింటెండెంట్లను పిలిచాము. సదరు మీటింగులో ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్లు చెప్పిందేమిటంటే వారి దగ్గర

ఉన్న సిస్టం ప్రకారంగా శానిటేషన్‌లో వాడే చీపురుకట్ట పాడైతే మళ్లీ కొత్తది కొనుగోలు చేయాలన్నా సరే పైనుంచి పర్మిషన్ రావాలని చెప్పారు. సంబంధిత శాఖ గురించి మొత్తం సమీక్ష చేసిన తరువాత మంచి పద్ధతిలో ఆసుపత్రులు ఉండాలంటే ఏం కావాలని నేను అడిగితే మీరు గనుక మాకు నిధులను సమకూర్చి అధికారమిస్తే మీరు ఆశించిన రీతిలో ఆసుపత్రులను మేం చూపెడతామని వారు నాతో ఛాలెంజ్ చేశారు. కాబట్టి వారు కోరిన విధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులలో ఉన్న 17,639 బెడ్లకు పర్ మంత్ పర్ బెడ్ రూ.6వేలు ఇచ్చి వారికి అధికారాలిస్తే ఎవరి ఆసుపత్రి వాళ్లం మెయింటెయిన్ చేస్తాం, గౌరవ ఎమ్మెల్యేలు ఛైర్మన్‌లుగా ఉన్నారు. ఎప్పుడైనా ఎవరైనా వచ్చి చూడండి. మా ఆసుపత్రి పరిశుభ్రంగా లేకపోతే వారిమీద చర్యలు తీసుకోమని చెప్పారు. కాబట్టి వారు చెప్పిన ప్రకారం ప్రభుత్వం నుంచి హెచ్.ఓ.డిలకు పవర్స్‌ను డెలిగేట్ చేయడం జరిగింది. హెచ్.ఓ.డిల నుంచి సూపరింటెండెంట్‌లకు అధికారాలను డెలిగేట్ చేశాం. కాబట్టి ఆసుపత్రి సూపరింటెండెంట్ల దగ్గరనే నిధులు ఉంటాయి. ఆ ప్రకారంగా 17,639 బెడ్లకుగాను పర్ మంత్ పర్ బెడ్ రూ.6వేల చొప్పున మొత్తం రూ.171 కోట్లు కేటాయించాం. నేను గౌరవ శాసనసభ్యులను ప్రార్థిస్తున్నాను. రాబోయే మూడు నాలుగు నెలల తరువాత మీ మీ నియోజకవర్గాలలో ఉన్న ఆస్పత్రులలో మీరే ఛైర్మన్లుగా ఉండి సమీక్ష చేసి ప్రభుత్వం ఈ విధంగా ప్రతిపాదించింది కాబట్టి మన ప్రభుత్వ ఆస్పత్రి కూడా టిప్‌టాప్‌గా ఉండాలని చెప్పండి.

అంతే కాకుండా ప్రభుత్వాసుపత్రులలో ఉన్న పాత బెడ్లన్నింటిని ఓపెన్ ఆక్షన్ కింద అమ్మండి. మొత్తం కొత్త బెడ్ల కొనుగోలుకు నిధులు మంజూరు చేశాం. అంతే కాకుండా పేద ప్రజలు ఆస్పత్రికి వెళ్లినప్పుడు ప్రైవేట్ ఆస్పతులు రకరకాల టెస్టులను చేయించుకోమని చెబుతుంటారు. డెంగ్యూలాంటి వ్యాధి సోకినప్పుడు ప్లేట్‌లెట్స్ మిషన్‌లు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ప్రతి జిల్లాలో నాలుగు సెంటర్లలో అంటే మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 40 సెంటర్లలో డయాల్సిస్ మెషనరీ, సి.టి స్కాన్, ఎమ్.ఆర్.ఇ, అల్ట్రా సౌండ్ వంటి ఎక్విప్‌మెంట్లు, అంటే ఏవైతే కార్పోరేట్ ఆస్పత్రులలో అత్యంత ధనికులు వైద్య పరీక్షలు చేయించుకుంటారో ఆ విధంగా పేద ప్రజలు కూడా చేయించుకోవడానికి రెండు నెలల్లో తెలంగాణలో ప్రతివాళ్లు చికిత్స కోసం హైదరాబాదుకు రాకుండా వాళ్ల జిల్లాలోనే నాలుగు సెంటర్లు ఉంటాయి కాబట్టి ఎవరికి ఏ సెంటర్ దగ్గరగా ఉంటే అక్కడే టెస్టులు చేయించుకునే అవకాశముంటుంది.

మెడిసిన్స్ కొనుగోలు చేయడానికి ప్రైవేట్ మెడికల్ షాపుకు ప్రిస్క్రిప్షన్ రాస్తే అలాంటి డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేస్తామని చెప్పాము. మెడిసిన్స్ కొనుగోలు కోసం గత బడ్జెట్‌కంటే ఈసారి రెండింతలు పెంచాము. పేద ప్రజలు ప్రైవేట్ మెడికల్‌షాపుకు వెళ్లి మందులు కొనుగోలు చేసే బాధ తప్పుతుందని మనవిచేస్తున్నాను.

ఇంకొక సంతోషకరమైన విషయమేమిటంటే దళిత గిరిజనుల బిడ్డలకు గ్రీన్ హౌస్ విషయంలో గానీ, డ్రిప్ ఇరిగేషన్ సిస్టంలో గానీ వందశాతం సబ్సిడీ ఇవ్వాలని బడ్జెట్‌లో నిర్ణయించాం.

ఈ బడ్జెట్‌లో తీసుకున్న ఇంకొక సంతోషకరమైన నిర్ణయమేమిటంటే కళ్యాణ లక్ష్మి పథకాన్ని బి.సిలతోబాటు బి.పి.ఎల్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వర్తించే విధంగా చేశామని ప్రకటిస్తున్నాను.

సంక్షేమ హాస్టళ్లకు ఏ విధంగా సన్నబియ్యాన్ని అందించామో అదే విధంగా ఈసారి కాలేజీ హాస్టళ్లకు, యూనివర్సిటీ హాస్టళ్లకు కూడా ఎక్స్‌టెండ్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

హైదరాబాదులోని ప్రభుత్వాసుపత్రులకు చాలామంది నిరుపేదలు గ్రామాల నుంచి వచ్చి కొన్ని సందర్భాలలో దుర దృష్టవశాత్తూ పేషెంటు మరణిస్తే ఆ శవాన్ని వారి ఇంటికి తీసుకెళ్లడానికి వారు పడే బాధ వర్ణనాతీతంగా ఉంటుంది. కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా సరే ప్రభుత్వాసుపత్రులలో చికిత్స పొందుతూ ఎవరైనా మరణిస్తే వారికి రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ ఖర్చుతోనే అంబులెన్స్‌లో శవాలను వారి ఇంటికి చేర్చడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటిస్తున్నాను.

ఈ సంవత్సరం 70 మైనారిటీ గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తున్నాం.

జాతీయ రహదారులు అంటే నేషనల్ హైవేలు మన తెలంగాణ రాష్ట్రంలో చాలా లో పర్సెంటేజీలో ఉన్నాయి. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో 2,573 కిలోమీటర్ల హైవేలు ఉంటే ఆంధ్ర ప్రాంతంలో 6,220 కిలో మీటర్లు ఉన్నాయి. మేం చాలా యాక్టివ్‌గా కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారితో సంప్రదింపులు జరుపగా వారు మన తెలంగాణ రాష్ట్రానికి 1850 కిలోమీటర్ల నేషనల్ హైవేను ఈ మధ్యనే మంజూరు చేశారు. అంతకు ముందు నేషనల్ హైవే కవరేజ్ 2.4%గా ఉండేది, జాతీయ సగటు 3.6%గా ఉండేది. ఇప్పుడు మనం ప్రయత్నించిన దానివల్ల కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకొచ్చి పరిస్థితిని గమనించి, చక్కదిద్దాల్సిన అవసరమున్నదని భావించి కొత్త హైవే రోడ్లను మంజూరు చేయడంవల్ల ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 2.4% నుంచి నేషనల్ హైవే యావరేజ్ has gone upto 3.7% అని ఈ సందర్భంగా మనిచేస్తున్నాను.

28 నెలల మా ప్రభుత్వ పాలనలో మాకు అనేక రకాల అవార్డులు వచ్చాయి. ఈ మధ్యనే గౌరవ ప్రధానమంత్రి గారు ఆల్ ఇండియా చీఫ్ సెక్రటరీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ ఇండస్ట్రియల్ పాలసీ, డెలివరీ దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నదని చెప్పారు. ఇంకా హడ్కో లాంటి సంస్థలు చాలా అవార్డులు ఇచ్చాయి. అవన్నీ నేను డబ్బా కొట్టుకోదల్చుకోలేదు. కానీ ఎందుకో గానీ కాంగ్రెస్ మిత్రులకు మాత్రం మాదంతా తప్పుగానే కనబడుతున్నది. నేను మనవి చేసేదేమిటంటే పర్ఫార్మెన్స్ క్రైటేరియా అనుకుంటే మేం చేసిన ప్రయత్నాలలో ప్రజా ఆస్తులు కాపాడాలి అనే సంకల్పంతో ముందుకు పోతున్నాం. హైదరాబాదు నగరంలో లంగ్‌స్పేస్ ఉండాలి. ఉన్న బొటానికల్ గార్డెన్‌ను ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారు. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హైకోర్టులో ఫైట్‌చేసి ఆయొక్క బొటానికల్ గార్డెన్‌ను తిరిగి సాధించుకున్నాము.

ఇఎన్‌టి ఆసుపత్రి గురించి మనందరికీ తెలుసు. దీంట్లో కూడా రెండెకరాల భూమిని రెగ్యులరైజ్ చేయడానికి కాంగ్రెస్ హయాంలో జి.ఓ ఇవ్వడం జరిగింది. మేం దాని గురించి హైకోర్టులో ఫైట్‌చేసి, హైకోర్టును మెప్పించి ఆ స్థలాన్ని తిరిగి ఇఎన్‌టి ఆసుపత్రికి స్వాధీనం చేశాం. పర్ఫార్మెన్స్ ఆఫ్ ద గవర్నమెంట్ విషయానికొస్తే గత ప్రభుత్వానికి మా ప్రభుత్వానికి ఉన్న తేడా గురించి చెబుతాను. ఇసుక మైనింగ్ ద్వారా ప్రభుత్వానికి రెవెన్యూ వస్తుంది. 2009-10లో ఇసుక మైనింగ్ నుంచి ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ.8 కోట్లు. 2010-11లోరూ.27 కోట్లు, 2011-12లో రూ.10 కోట్లు, 2012-13లో మరింత కుచించుకుపోయి రూ.1.6 కోట్లకు పడిపోయింది.

6.40 సా.

2013-14 వ సంవత్సరంలో ఏమి మాయరోగం వచ్చిందో అది రూ.5 లక్షలకు పడిపోయింది. 2014–15 వ సంవత్సరంలో రూ.13 కోట్లు వచ్చింది. 2015–16 వ సంవత్సరంలో రూ.340 కోట్లు వచ్చింది.

( ట్రెజరీ బెంచీల నుంచి సభ్యులు బల్లలు చర్చడం జరిగింది)

This is an indication to the performance of T.R.S. Government. ఇవి లెక్కలు, నేను స్టోరీని చెప్పడం లేదు. This is efficient performance of T.R.S. Government. లెక్కలు చెబుతున్నాను. దీనిని ఎవరైన డిస్ప్యూట్ చేయవచ్చు. నేను సమాధానం చెబుతాను. నేను చివరిగా గౌరవ సభ్యులతోచేసే మనవి ఏమనగా, కొత్త రాష్ట్రం, కొత్త సందర్భం, మనం కొన్ని విషయాల్లో బేదాభిప్రాయాలు ఉన్నప్పటికి, యూనిఫైడ్‌గా, కలిసి పనిచేస్తే, రాష్ట్రం అతి వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఎన్నికలకు మూడు సంవత్సరాల సమయం ఉన్నది. ఇంకా చాలా దూరంలో ఉన్నాము. తప్పకుండా రాష్ట్రం అతి వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఎన్నికలు ప్రజలు నిర్ణయిస్తారు. చాలా దూరంలో ఉన్నాము. ఇప్పుడు పడేది అంతా పునాది. మేము ఒంటెద్దుపోకడతో చేయాలని లేదు. ఇరిగేషన్ విషయంలో చర్చ పెడుతాము. మీ సూచనలు ఇవ్వండి. మీరు చెప్పే సూచనలు ఉత్తమంగా ఉంటే తప్పకుండా స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. మీకెటువంటి అనుమానం అవసరం లేదు. మేము ఖచ్చితంగా దానిని వంద శాతం ఆచరణలో చూపెడుతాము. నేను ఒట్టి మాటలు చెప్పను. ప్రధానమైన విషయాలను తప్పకుండా చర్చిద్దాము. ఇంకా కాళేశ్వరం ఉంది. ప్రాణహిత– చేవేళ్లకు రీడిజైనింగ్ చేయాల్సిన అవసరం ఉన్నదని నేను భావించాను. దానికి గల కారణాలు, అవసరాలు వివరిస్తాను. అందరి ఆమోదంతోనే ముందుకు పోదాము. మాకెటువంటి భేషజాలు లేవు. అందరం కలిసి సమిష్టి నిర్ణయాలు తీసుకుందాము, ఆవిధంగా ముందుకు పోదామని తెలియజేస్తున్నాను. చివరగా, మరో శుభవార్తను చెబుతాను. ఈ మధ్యనే కొత్త జిల్లాల గురించి మాట్లాడుతున్నాము. కొత్త జిల్లాల విషయం ఏమైందని కొంత మంది మిత్రులు మొన్న బడ్జెట్ సందర్భంగా కూడా అడిగారు. ఈ విషయంలో చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో కమిటి వేశాము. తప్పకుండా కొత్త జిల్లాలను చేసుకుంటాము. ఇప్పటికే మనం చాలా నష్టపోయాము. నేను గతంలో, మరల కూడా చెబుతున్నాను. భారతదేశం మొత్తంలో జిల్లాలను రీ ఆర్గనైజ్ చేసుకున్నాయి. అలా చేయని రెండే రెండు రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ అని తెలియజేస్తున్నాను. నవోదయ పాఠశాలలను కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. మొన్న కూడా జిల్లాకు ఒక నవోదయ పాఠశాల అని ప్రకటించింది. మనకు 10 జిల్లాలు ఉన్నందున 10 పాఠశాలలు మాత్రమే వస్తాయి. అదే 20 జిల్లాలు ఉంటే 20 వస్తాయి. అదే విధంగా అనేక విషయాల్లో కేంద్రం జిల్లాకు ఒకటి అనే ప్రకటించే ఆస్కారం ఉంటుంది. మనకు వస్తున్న శుభవార్త ఏమనగా ఈ మధ్యనే కేంద్ర హోం శాఖ మంత్రి గారిని కలిసినప్పుడు స్టేట్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో శాసనసభ స్థానాలు ఆంధ్రప్రదేశ్‌లో 225కు, తెలంగాణలో 153 పెరగాలని చెప్పిన దానికి ఎప్రిల్ మాసంలో జరిగే సమావేశంలోనే బిల్లు బెట్టి పాస్ చేస్తామని కేంద్రం ప్రయత్నాలు చేస్తుంది. నిన్ననే మన పార్లమెంట్ సభ్యులు, రాజనాథ్ సింగ్ గారిని కలిసారు. ఆ ప్రాసెస్ వేగంగా జరుగుతోంది. పార్లమెంట్ నియోజకవర్గాలు ఇతర జిల్లాలోకి ఓవర్ ల్యాప్ అయినప్పటికి, శాసన సభ నియోజకవర్గాలు ఒక జిల్లా యూనిట్‌గా, ఒక పరిధిలో ఉండాలి

కాబట్టి ఆ ప్రక్రియ అయినా తరువాత చేసుకుందామా, అది ఎంత సమయంలో అవుతుందీ. ఒకసారి బిల్లు పాస్ అయి వస్తే, కేంద్ర ఎన్నికల సంఘం ఏం చెబుతుందనే దానిని అనుసరించి కొత్త జిల్లాలను చేసుకుందాము. వాటిని కూడా చేస్తామని తెలియజేస్తు, చర్చలో పాల్గొని మంచి సలహాలు ఇచ్చిన గౌరవ సభ్యులకు ధన్యవాదములు తెలియజేస్తు, విమర్శ చేసిన వారు కనీసం నేను చెప్పిన తరువాత అయిన రియలైజై అప్రాప్రియేషన్ బిల్లుని ఏకగ్రీవంగా ఆమోదించే సత్‌సంప్రదాయాన్ని నెలకొల్పుదామని మనవి చేస్తు సెలవు తీసుకుంటున్నాను.

** శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం చేస్తున్న అనేక విషయాలను సుదీర్ఘంగా తెలియజేశారు. ఇదే సందర్భంలో నూతనంగా వచ్చిన ప్రభుత్వానికి సహకరించడంతోబాటుగా, సమస్యల పరిష్కారానికి పరస్పర అవగాహన గురించి కూడా తెలియజేశాము. అధ్యక్షా, నేను ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి మేము ఏదైనఒక విషయాన్ని లేవనెత్తుతున్నామన్నా, మాట్లాడుతున్నామన్నా, మీరు ఏవిధంగా విమర్శగా తీసుకోకూడదని అంటున్నారో, మేము చెప్పేటువంటిది విమర్శగా కానీ, ప్రభుత్వాన్ని నిందించాలని కానీ, లేకుంటే ప్రభుత్వాన్ని ఏదో నిర్బంధించాలనిది మా ఉద్దేశం కాదని తీసుకోవలసిన అవసరం ఉన్నది. కానీ, నూతనంగా వచ్చిన ఈ ప్రభుత్వం, నూతన ఒరవడితో, చాలా పురోగతిని సాధించడానికి, సాధ్యాసాధ్యాల గురించి ఆలోచించమని, దానిలో ఒడిదొడుకులని కనిపెట్టమని, ఇది చేస్తున్నామని, ప్రజలు గందరగోళంలో పడకుండా ఉండటానికి, ఇది మా అనుభవాన్ని, మీకున్న పరిస్థితులను తెలియజేసే విషయంలో, మిమ్ముల్ని వివర్శించడానికే మేము ఇక్కడ కూర్చున్నామని, వారికి ఉండకూడదని మీకు మనవి చేస్తున్నాను. కానీ, మేము లేవనెత్తే విషయాలను నిజంగా అవసరమని భావిస్తే, మీరు ఆలోచించి తదుపరి చర్యలు తీసుకోవడం లేదా పునః పరిశీలించడం చేయండి. లేనిచో మేము మాట్లాడిన మాటలు, మీరు ఇచ్చిన హామీలు రెండింటిని కనిపెట్టి ప్రజలు నిర్ణయిస్తారు. అందుకు సందేహం లేదు. పరస్పరం మనం ప్రేమ, అవగాహనతో ఉంటాము. సమస్య, విషయాలను వేరువేరుగా చూడాలని కోరుతూ, ఇంత సుధీర్ఘంగా వివరాలను అడిగి తెలుసుకోవాలని కానీ, మీరు క్లారిఫికేషన్ ఇవ్వాలని కానీ, మరల మీరు సమయాన్ని తీసుకోవాలని సంకేతంగా ఉండటానికి నేను రెండు, మూడు విషయాలను గుర్తు చేస్తున్నాను. ఇది మేము చేస్తున్న పని అని గుర్తుచేయదల్చాము. ఒక విషయంలో మీరు చాలా సత్యం చెప్పారు. మీరు మాట్లాడిన సందర్భంలో నేను బయట ఉన్నాను. ప్లాన్ బడ్జెట్‌లో 79 శాతం ఖర్చు చేశారా? లేక బడ్జెట్ మొత్తంలో 79శాతం ఖర్చు చేశారా? బడ్జెట్ మొత్తంలో అనేది మీ ఉద్దేశం అని అనుకుంటున్నాను. మరొకసారి అడిగి తెలుసుకోండి. మీరు ప్లాన్ అని చెప్పారు. కానీ అది బడ్జెట్‌లో అయి ఉంటుంది.

శ్రీ కె.చంద్ర శేఖర్ రావు: నేను చెప్పింది మొత్తం కూడా ప్లాన్ బడ్జెట్‌కి సంబంధించినదే. కేంద్ర ప్రభుత్వం గురించి చెప్పినది కూడా ప్లానే, గత పది సంవత్సరాల కాంగ్రెస్‌ది కూడా ప్లాన్ బడ్జెట్టే, టిఆర్ఎస్‌ది కూడా ప్లాన్ బడ్జెట్టే.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గత 2014-15 వ సంవత్సరం బడ్జెట్‌లో 63,000 కోట్లు రూపాయలు వస్తే, ప్లాన్ బడ్జెట్‌లో రూ.23,500-23,600 ఖర్చు అయ్యాయని చెప్పారు. ఇది బడ్జెట్‌లో 70శాతమా, 80 శాతమా అనేది చెప్పాల్సిన అవసరం ఉన్నది. ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మీరే చెప్పారు. మేము చెప్పేదిమీ లేదు. మీరే ఒకసత్యం చెప్పారు. 15 శాతం ట్యాక్స్ రెవెన్యూ ఆదాయం వచ్చిందని చెప్పారు. అది సత్యం. దానిని మేము అంగీకరిస్తున్నాము. 2014-15 వ సం. బడ్జెట్‌లో 15-16 శాతం వస్తే చాలా గొప్ప అని చెప్పాము. కానీ, మీరు 30-34 శాతం వస్తుందని చూపించారు. దానిని వద్దు అని మేము చెప్పాము. మేము తెలియపరిచినది వాస్తవమా, విమర్శా అనేది చెప్పండి. అది వాస్తవమో లేదా అనేది చూడండి. మీరు ఇప్పుడు చెప్పారు. 79.52 గత ప్రభుత్వాలు ఖర్చు చేయగా, మేము 80.33 ఖర్చు చేశామని చెప్పారు. మీరు గత ప్రభుత్వం కంటే 0.8 శాతం అధికంగా ఖర్చు చేసినందుకు సంతోషం. కానీ, 79.52 శాతానికి 80.33 శాతానికి ఎంత తేడా ఉంటుంది. ఇంచుమించు, మేము తక్కువ చేయలేదని చెప్పుకోవడం సబబు కాదా, మీరు ఎంత ఎక్కువ చేశారో చెబితే, దీనికి దానికి తేడా కలుపుకొని మరల ఆలోచిద్దాము, మీరింకా ముందుకు పోతుంటే మేము సహకరిస్తాము.

(అంతరాయం)

**6.50 సా.** ఇంచుమించు మేమేమి తక్కువ చేయలేదు అని మేము చెప్పుకోవడం సబబు కాదా? కానీ, మీరు ఎంత ఎక్కువ చేశారో చెప్పుకుంటే, దీనికి దానికి తేడా చూసుకుని మరల ఆలోచిద్దాము. ఇంకా మీరు ముందుకు పోతుంటే మేము సహకరిస్తాము.

(ట్రెజరీ బెంచ్‌ల నుండి అభ్యంతరం)

ఓకేవారు ఎట్లా చెబితే అట్లా. వారు చెప్పిందే మేము చెప్పాము. 2015-16సంవత్సరంలో గ్రోత్‌రేటు 11.7శాతం. సరే గ్రోత్‌రేటును బట్టే అప్పు వస్తుంది. మీరు చెప్పింది వాస్తవము. ఎఫ్ఆర్‌బిఎమ్

** An asterisk before the name indicates confirmation by the Member.

మీరు ఫాలో అవ్వాల్సిందే, మేము అంగీకరించాల్సిందే. కానీ, గుర్తు చేస్తున్నది ఏమంటే 2012-13సం.లో అప్పుడు ఉన్న ప్రభుత్వ గ్రోత్ రేటు 11.7శాతం. బుక్‌లోనే ఉంది. 2013-14సంవత్సరంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది, అప్పటి గ్రోత్ రేటు 13.9శాతం. 2014-15సంవత్సరంలో మీ ప్రభుత్వం వచ్చిన తరువాత 13.4శాతం ఉంది. 2015-16 సంవత్సరంలో 17శాతం, ప్రస్తుత సంవత్సరం 2016-17 లో 11.7శాతం గ్రోత్‌రేటు వస్తుంది. అంటే ఔట్‌లుక్‌లో 4 సంవత్సరాలదే ఉంది. కాబట్టి, నేను ఆ రెండు కంపేర్ చేస్తున్నాను. అదేమి తక్కువా అధ్యక్షా, ఇంచు మించు మనిద్దరం ఒకటిగానే ఉన్నాము కదా.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: సర్ దానిలో ఒక తమాషా ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో స్టాటస్టికల్ డిపార్ట్‌మెంట్‌వారు ఇదంతా చేస్తారు. దీనిలో ఏముందంటే, చాలా మందికి అర్థం కూడా కాదు. ఇందులో పెద్ద కన్‌ఫ్యూజన్ ఉంది. ఒకటి కరెంట్ ఛార్జీల మీద ఒక ఫిగర్ వస్తుంది. కాన్‌స్టాంట్ మీద ఇంకొకటి వస్తుంది. ఈ ప్రొజెక్షన్స్ అన్నీ ఒక రకంగా బయట చూసే వారికి అర్థం కాదు. అల్టిమేట్‌లీ మన రాష్ట్ర ప్రభుత్వంగా ఏమి చూస్తామంటే మన జిఎస్‌డిపికి వ్యతిరేకంగా ఎంత వరకు మనకు ఋణ పరిమితి ఉంటుంది, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేయడానికి ఎంత వరకు పోగలుగుతాము అనే వాటిని ఎక్కువగా పరిగణనలోకి తీసుకున్నాము. ఎస్‌ఓఆర్ 15శాతం గ్రోత్ తప్పకుండా ఉంది అందులో డౌట్ లేదు. అవి ఏమున్న సంగతి తమరికి తెలిసిందే. కావాలంటే మీకు లెక్కలు కూడా ఇస్తాము. మనకు వచ్చేది ట్యాక్స్ రెవెన్యూ, నాన్ ట్యాక్స్ రెవెన్యూ మీకు తెలియనిది ఏమున్నది. ట్యాక్స్‌కి సంబంధించి వ్యాట్, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ట్రాన్స్‌పోర్ట్. నాన్ ట్యాక్స్‌కి సంబంధించి శ్యాండ్, మైన్స్. ఈ రెండింటి గ్రోత్ గురించి నేను చెబుతున్నాను. కరెంట్ ప్రైసెస్ ప్రకారం 11.7శాతం, మన ఎస్‌ఓఆర్ గ్రోత్ ట్యాక్స్ రెవెన్యూ, నాన్ ట్యాక్స్ రెవెన్యూ రెండు కలిపి 15శాతం ఉంది. మనం చాలా హెల్తీగా ఉన్నాము.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, నేను అదే చెప్పాను. 15శాతం గ్రోత్ రేటు ఉన్నది సత్యం, వచ్చింది, నిజమే. ఇదే నిజాన్ని నేను చెప్పాను. కానీ, మీరు బడ్జెట్‌లో మాత్రము 30శాతానికి పైగా వస్తుందని చెప్పారు, అది తప్పు. 15శాతమే వస్తుందని నేను చెప్పాను. ఇప్పుడు మీరు15శాతమే వస్తుందని ఒప్పుకున్నారు, సంతోషం. జిఎస్‌డిపి, కాన్‌స్టెంట్ ప్రైస్ మరియు కరెంట్ ప్రైస్ రేట్లలో గ్రోత్ రేటు మీరు ఇచ్చిన పుస్తకములోనే ఉన్నాయి. నేను చెబుతున్నది ఏమంటే ఈ కరెంట్‌ప్రైసెస్‌లో 11.7శాతం ఈ సంవత్సరం వస్తుందని అన్నారు. గత సంవత్సరం 13.4 శాతం వచ్చింది, అంతకు ముందు సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 13.9శాతం ఉంది. అంతకంటే ముందు సంవత్సరం 11.7 శాతం తక్కువగా కొంచెం ఇటు అటుగా ఉన్నది. అంత అర్థాన్నం ఏమీ కాలేదు. మీరు కూడా అంత విమర్శించడం సబబు, మేము విమర్శించడంలేదు గానీ, విషయం గురించి చెబుతున్నాను.

(ట్రెజరీ బెంచ్‌ల నుండి అభ్యంతరం)

నేను వాదోపవాదాలకు కూడా పోవడం లేదు. ఇప్పుడు మాకు సమాధానం ఇవ్వమని కూడా అనడం లేదు. కానీ, అప్పటి గ్రోత్ రేటు, ఇప్పటి గ్రోత్ రేటు కొంచె అటు ఇటుగా ఉందనే విషయాన్ని మీరు అర్థం చేసుకోండని చెబుతున్నాను. అయితే ఇంత కంటే వెయ్యి రెట్లు పరిగెడితే గానీ, మనం ముందుకు సాగము అనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు అదే బడ్జెట్‌లో 15శాతం వస్తుందని 115వేల కోట్లకు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. 22వేల కోట్లకు పైగా సప్లిమెంటరీ బడ్జెట్ పెట్టారు మళ్లీ రూ.1,22,000కోట్లు అవుతుందా అనేది అనుమానం. కానీ, ఇదంతా కలిపినా మీరు లెక్కలు చూపించే నాటికి రూ.85-86వేల కోట్లకు మించి ఖర్చు అవ్వదు. రూ.4వేలకు పైగా ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు కేటాయించామని ఇంకొక విషయం మీరు చెప్పారు. మేము కూడా అంతే పెట్టాము, ఇప్పుడు మాత్రం 11వేల కోట్లు పెట్టారు. కానీ, మీ అకౌంట్స్ వచ్చే నాటికి ఇది రూ.5 లేక రూ.6 వేల కోట్ల కంటే ఖర్చు జరగదు. ఇది కూడా ఎందుకు చెబుతున్నానంటే మీరు చెబితే మేము విని చప్పుడు చేయకుండా పోయామని ప్రజలైనా నవ్వుతారేమోనని, విషయాలన్నింటిని మేము కూడా జాగ్రత్తగా గమనిస్తున్నామని చెప్పడానికే ఈ విషయాలు చెబుతున్నాను.

ప్రధానంగా వచ్చిన ఈ కొత్త రాష్ట్రంలో చాలా చేయాలి. చేయడానికి తీవ్రమైన ఆలోచన, ఉత్సాహం ఉన్న మాట వాస్తవము. అందుకు అనుగుణంగా వివరాలు చెప్పున్న మాటా వాస్తవము. కానీ, అంత వేగంగా పోవడానికి మేము ఏ విధంగా సహకరించాలనే ఈరోజుకీ మేము అసెస్ చేసుకుంటూనే ఉన్నాము. కానీ, సాధ్యా సాధ్యాలను, ఆచరణ సాధ్యాల పైన మాకు కొంత అవగతమైతే బాగుండును కదా అన్నదే మా ఉద్దేశం. మాకు అవగతం అవకున్నా మేము మిమ్మల్ని విమర్శించదలచుకోలేదు. మీరు కొంత ఆలోచించండి, ఈరోజు కాకపోయిన మరల బడ్జెట్ వచ్చే నాటికైనా ఆలోచించడి అని చెబుతున్నాము. 12శాతం రిజర్వేషన్‌కిసంబంధించి మొదటి బడ్జెట్ సమావేశాల్లో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఈ పనులన్నీ చేయాలని ప్రభుత్వానికి ఉన్నది. అది నెరవేరడానికి మనమందరం సహకరించాల్సిందే. దానికి సంబంధించిన

తీర్మానం చేయాల్సిందే. మోదీ గారిని నిర్బంధం చేయడానికి వీరికి తోడుగా ఉండాల్సిందే. కానీ, వీటి సాధ్యాసాధ్యాల గురించి మళ్లీ ఆలోచించారా? చెన్నైలో దీనిని 9వ షెడ్యూల్‌లో చేర్చుకున్నారు. మన షెడ్యూల్‌లో చేర్చుకోలేదు. అయినప్పటికీ అది కూడా సుప్రీం కోర్టులో ఉంది. ఈ తరుణంలో మాకు షెడ్యూల్ ఇస్తారా, అసలు మనకు వస్తుందా, ఏ విధంగా వస్తుంది? ఈ విషయాలన్నీ వివరంగా టైం టు టైం ఈ సభ ద్వారా మాకు చెబితే ఆందోళన చేసే వారందరికీ తెలుస్తుంది, వారికి మేము కూడా చెబుతాము. లేకపోతే అది వచ్చేట్లు లేదు అని చెప్తే, వచ్చేటట్లు లేదని అది వచ్చేటప్పుడు ఇద్దరం కలిసి లాక్కుని వస్తామని అయినా చెబుతాము. కానీ, మీరు చెప్పడం మేము విని పోవడం కాకుండా ఇద్దరం కలిసి ఏమి చేద్దామని ఆలోచించాల్సిన అవసరం ఉంది. అందుచేత చెన్నై నుండి నివేదిక తెప్పించి తరువాత సమావేశాల్లో పెట్టండి. ఒకవేళ మీరు అధ్యయనం చేస్తే అది కూడా చెప్పండి. 3ఎకరాల భూమి మీరు ఇవ్వాలని ఉన్నా భూమి దొరకదని చెప్పాను. అయినా ఇప్పటికైనా ఎంత దొరికితే అంత చేసుకుందాము. మీకు తోడుగా మేము ఉంటాము. అది కూడా ప్రణాళిక ఎప్పటి వరకు, ఏ విధంగా అనే సాధ్యా సాధ్యాలను తెలపాలి. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు ఇస్తానంటుంటే మీరు తోడుగా ఉండడం లేదని మమ్మల్ని ప్రజలు తిట్టకుండా ఉండాలని. లేక ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు, మీరు వట్టిగానే కాదు కూడదని అంటున్నారని అంటే మేమేదో వ్యతిరేకిస్తున్నట్టు మమ్మల్ని తిట్టడం, మీరు ఎప్పుడు ఇస్తారని మిమ్మల్ని అడగడం ఎందుకు? ఆ విషయాలన్నీ సాధ్యా సాధ్యాలను మీరు మరల ఒకసారి ఆలోచించండి. నేను సంకేతాన్ని మాత్రమే చెప్పాను, ఇప్పుడు కూడా మరొకసారి చెబుతున్నాను. ప్లాన్ బడ్జెట్ 79.5, 8.33, 0.8 ఎంతో తేడా ఉంది. మేము కొంచెం వెనుకకు ఉన్నాము. కానీ, మీరు ముందుకు ఉన్నారు కదా, సంతోషం, అభినందిస్తున్నాను.

7.00 రా. అధ్యక్షా, ఈ విషయం గురించి మమ్మల్ని అధ్వాన్నమని చెప్పడానికి లేదు. మీరు వేగవంతమని చెప్పడానికి లేదు. అందరం కలసి వేగవంతమవడానికి ప్రయత్నం చేద్దాము అభ్యంతరం లేదు. ఈ సంవత్సరం 86-87 కంటే ఎక్కువ రాదని అన్నాము. మిగిలిన అన్ని విషయాల్లోకి పోకుండా మూడు, నాలుగు విషయాలు మాత్రమే గుర్తు చేసి మా సభ్యుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ బిల్లును వివిధ అంశాల్లో వ్యతిరేకిస్తున్నానని అన్నారు. మిమ్మల్ని విమర్శించడానికి, వ్యతిరేకించడానికి కాదు. కాని మిమ్మల్ని అలర్ట్ చేయడానికి, మేము చెబుతున్న విషయాల్లో అర్థం ఉందా లేదా? మేము ఏమి చేయలేదని ప్రజలు మమ్మల్ని అనుకోవడానికి మాత్రమే తప్ప, వేరే విధంగా కాదు. ప్రభుత్వాన్ని వ్యతిరేకించి మేము గొప్పగా సాధించాలనే ప్రయత్నం కాదనే విషయాన్ని మీరు గుర్తు చేసుకుని వేగవంతమైన అభివృద్ధితో ముందుకు వెళ్లేందుకు మీ కృషికి మా సహకారం ఉంటుందని మీకు తెలియచేస్తున్నాను. సాధ్యాసాధ్యాలు కాని విషయాలను గుర్తు చేస్తున్నాను. మీరు చాలా సుదీర్ఘంగా చెప్పారు. మీరు ముందుకు వెళుతూ బాగు చేస్తుంటే, ప్రజలు మిమ్మల్ని అభినందిస్తారు. జిహెచ్ఎంసి ఎన్నికల సంకేతం ప్రజలు మీకిచ్చారు. ఇలా ఒకటి తరువాత ఒకటి సంకేతాలు వస్తుంటే మేము ప్రతిపక్షంలోనే కూర్చుంటాము.

(సభలో నవ్వులు)

ఎందుకంటే కాల గమనంలో అక్కడి నుంచి ఇక్కడికి వచ్చాము. ప్రజల ఇష్టం ఉంటే మరల అక్కడికి వెళ్తాము. ఇక్కడి జరిగే విషయాలపై ప్రభుత్వాన్ని అలర్ట్ చేయడానికి, ఇందులోని సాధ్యాసాధ్యాలను, విషయాలను, వివరాలను గుర్తు చేయడానికి మాత్రమే చెబుతున్నాను. విమర్శలు చేసి ప్రజా ప్రయోజనాలకు ఇబ్బంది పెట్టాలని కానీ, ప్రభుత్వ నడివడికని అడ్డుకోవాలని, మా ఉద్దేశం కాదు. వాస్తవాలు, సత్యాలపై మాకున్న అనుభవాలను మీకు తెలియపరచి ప్రభుత్వాన్ని సెట్‌రైట్ చేయడానికి, కరెక్ట్ చేయడానికి, భవిష్యత్తులో ఈ విషయాలను సరిదిద్దుకోడానికి అవకాశం ఉంటుందని మా ఈ కార్యక్రమాన్ని మీకు తెలియచేస్తూ, అన్ని విషయాలపై సమాధానం ఇవ్వమని కోరడం లేదు. అన్ని విషయాలను గుర్తు చేసి అన్నిటిపై మేము విజిలెంట్‌గా ఉన్నామని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: పెద్దలు జానారెడ్డిగారు అలర్ట్ చేసి మంచి సూచన చేశారు. జాగ్రత్తగా ఉండమని, ముందుకు వెళ్లమని, కాంక్రీట్‌గా మంచి పని చేస్తే వారు మద్దతుగా ఉంటుంది అన్నందున, వారికి హృదయ పూర్వక ధన్యవాదములు.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): محترم اسپیکر صاحب! میں آپ کے ذریعہ سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں کہ حضرت حسین شاہ ولی کی موقوفہ جائیداد کی جو unallotted land ہے، اس کے لئے ایک کمیٹی تشکیل دینے کا وعدہ کئے ہیں۔ میں صرف ایک ہی چیز اس میں اضافہ کرنا چاہتا ہوں کہ جلد از جلد اس کمیٹی کی تشکیل دیجئے اور اس کمیٹی کو ایک time bound بنایئے، وقت مقرر ہونا چاہئے تا کہ اس کے نتائج آ سکیں، اور اس کے لئے بھی شکریہ ادا کرتا ہوں کہ سی ایم صاحب نے یہ بھی کہا کہ جتنا amount جو دوسرے کمپنیز کو land allot کیا گیا تھا، اس کو بھی دینے پر غور کیا جائے گا یا اس کو بھی واپس دیں گے۔ تو اس کے لئے بھی میں سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں کہ انہوں نے اس پر وضاحت کی۔ صرف ایک بات میں دوبارہ کہنا چاہتا ہوں کہ بار بار ہم یہ بات کہہ رہے ہیں کہ اردو زبان کو روزگار سے مربوط کیجئے۔ اردو زبان پڑھنے کے بعد اگر روزگار کا موقع نہیں ملے گا تو وہ زبان ختم ہو جائے گی، کمزور ہو جائے گی۔ تو میں آپ کے ذریعہ سی ایم صاحب سے مطالبہ کرتا ہوں کہ جتنے بھی سرکاری ملازمت کے تقررات کے امتحانات ہوں گے، ان سارے امتحانات کو اردو میں بھی منعقد کریں۔ اگر آپ اردو میں منعقد کریں گے تو اردو زبان زندہ رہے گی اور اردو پڑھنے والے کو سرکاری ملازمت میں بھی موقع ملے گا۔ میں آخر میں یہ بات ضرور کہوں گا کہ مسلمانوں on par with SCs and STs کو treat کیا جائے۔ اس کے جی او کو اگر آپ جلد سے جلد نکال دیں تو مسلمانوں کو کافی فائدہ ہوگا۔ یہ بات میں بار بار کہہ رہا ہوں، امید کرتا ہوں کہ سی ایم صاحب اس پر عمل آوری کریں گے اور رباط کے تعلق سے بھی شکریہ ادا کرتا ہوں۔ اور آخر میں سی ایم صاحب شاید بھول گئے، میں یاد دلانا چاہتا ہوں کہ اجمیر شریف میں ایک اور رباط ان لوگوں کے لئے جو عرس میں جاتے ہیں، ان کے لئے بھی ایک رباط بنانے کا سی ایم صاحب کا وعدہ تھا، اور بجٹ میں allocate بھی کیا گیا ہے، اس کو بھی اگر جلد از جلد کر دیں اور اس کا اعلان کر دیں تو ایک اچھا پیغام جائے گا۔ میں یہی وضاحت سی ایم صاحب کے ذریعہ چاہتا ہوں۔

جناب کے چندرا شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): اسپیکر صاحب! اکبر صاحب کو میں یہ بتانا چاہوں گا کہ اقلیتی بہبود کے لئے اس سرکار کے ذریعہ ضرور کچھ اچھے قدم اٹھائے جا رہے ہیں، کچھ اچھے کام بھی کئے جا رہے ہیں جس کو آپ نے قبول کیا اس پر آپ کا بہت شکریہ۔ کمیٹی کی تشکیل جتنی جلدی ہو سکے، اتنی جلدی ہم ضرور کریں گے۔ یہ میں آپ سے وعدہ کرتا ہوں۔ اجمیر شریف کے بارے میں already میں ڈپٹی سی ایم جناب محمود علی صاحب کو بھیج چکا ہوں۔ وہ وہاں گئے۔ وہاں کے سی ایم صاحب سے ملے۔ اجمیر شریف کی خاصیت یہ ہے کہ میں وہ جگہ منت مانا تھا، تو وہیں میں جا کر کسی چیز کے لئے منت مانا تھا کہ اپنی ریاست کی طرف سے کچھ پیش کرتا ہے، اور اجمیر شریف میں بھی جو کہ دنیا کی جانی مانی مشہور جگہ ہے، کہاوت بھی ہے کہ جو بھی وہاں جا کر ہاتھ پھیلاتا ہے وہ جھولی بھر کر جاتا ہے، خالی نہیں جاتا۔ اگر تلنگانہ ریاست بنی تو حیدرآباد سے ایک اسپیشل ٹرین لے کر ہمارے دس اضلاع کے لوگوں کے ساتھ جو آنا چاہتے ہیں، ان کے ساتھ آؤں گا بول کر، ابھی پھر ایک بار محمود علی صاحب کو وہاں روانہ کرتا ہوں، میں بھی وہاں کے وزیر اعلیٰ سے بات کرتا ہوں اور جتنی جلدی ہو سکے وہاں رباط بنانے کی کوشش کریں گے، کیونکہ ہزاروں ہندو، مسلمان ہمارے پاس سے اجمیر جاتے ہیں، کسی ایک مذہب والے نہیں جاتے وہاں پر۔ اس لئے وہاں جو بھی جائیں، ان کے رہنے، کرنے کی سہولت رہے تو ہمارے لئے بہت اچھی بات ہوگی۔ اس کو ضرور ہم عمل میں لائیں گے۔ جتنی جلدی ہو سکے اتنی جلدی لائیں گے۔ اکبر صاحب نے ایک اچھی بات کی، میں وہاں اندر سن رہا تھا۔ تنقید کرنا چاہئے، لیکن تنقید برائے تعمیر یہ بڑی اچھی بات ہے۔ اردو کے لئے انہوں نے جو کہا، ہم لوگ بھی سوچ رہے ہیں۔ میں اتنی فصیح اردو جانتا نہیں ہوں لیکن میں بھی محبان اردو میں سے ہوں۔ اردو بہت پسندیدہ زبان ہے، میٹھی زبان ہے، ہر حالت میں اس کو بچانا چاہئے۔ اسی لئے ضرور کوشش کریں گے کہ اس کو روزگار سے جوڑا جائے۔ میں already آفیسروں کو کہہ چکا ہوں۔ جب ہمارے اقلیتی ریزیڈنشیل اسکولس کے لئے ہم لوگ بات چیت کر رہے تھے تو اقلیتوں کے کچھ بچے ہوں گے تو اس میں کچھ لوگ جو اردو جانتے ہیں، انہیں لوگوں کو آپ ملازمت دیجئے تاکہ ان کا مکمل اچھا ہو، بات چیت اچھی ہوگی، سمجھداری اچھی ہوگی بول کر کوشش کر رہے ہیں۔ جس حد تک آپ بات کہہ رہے ہیں، اس کے لئے جو کمیٹی ہم بنائیں گے، اسی کمیٹی میں آپ لوگ بھی discuss کیجئے۔ ایک بات آپ نے اچھی کی جو میں وہاں سے سن رہا تھا کہ اکبر صاحب کے کہنے پر انگریزی کا weightage نکال دے، اور آج امتحان لکھنے کا موقع ہے انگلش میں بھی اور تلگو میں بھی، اردو میں کیوں نہیں؟ اردو میں لکھے تو کیا ہمارے پاس Invigilator ہے؟ کس حد تک ہو سکتا ہے؟ کمیٹی میں آپ لوگ discuss کیجئے۔ اگر ویسا موقف ہے تو ضرور اردو میں بھی ہم امتحان لکھنے کا موقع دے سکتے، کوئی بڑی بات نہیں ہے، اردو ہماری دوسری سرکاری زبان ہے ہی۔ اسی لئے ان چیزوں پر آپ غور و فکر کیجئے، کس حد تک ہو سکتا ہے، اس کا اندازہ لگائیے۔ اگر ہو سکتا ہے تو سرکار اس کے لئے تیار ہے۔ اگر ہو رہا ہے تو بہت اچھی بات ہے۔ اس کے لئے میں کہہ دیتا ہوں، اس میں کوئی اعتراض نہیں ہے۔ کچھ لوگ اگر اردو میں لکھنا چاہتے ہیں تو کیوں اعتراض کرنا چاہئے۔ اس میں زبان کی کوئی پابندی نہیں ہے۔ تو ہم سب کر لیتے ہیں۔ اور آپ کالج بلڈنگس کا مطالبہ کر رہے تھے، اس کے لئے آپ 25 crores مانگ رہے تھے، 25 نہیں اور 5 کروڑ بھی جوڑ کر دیں گے، جتنی ضرورت ہوگی۔ پرانے شہر کے کالجس کو ترقی دینا اچھا ہے۔ بلالہ صاحب نے بھی ایک جگہ مجھے بلایا، وہاں بھی وہ

educational institution کی بلڈنگ بنانے کا ہے، اسے بنائیں گے۔ ضرور آپ نے جن چیزوں کے بارے میں کہا، ان پر غور کریں گے۔ ان شاء اللہ جلد سے جلد ہم لوگ مکہ اور مدینہ کے رباطوں کے بارے میں وہاں کے خلیفہ ہو یا بادشاہ ہو، ان کے پاس ایک delegation بھیجیں گے۔ ہو سکتا ہے کہ مجلس کی طرف سے بھی آپ لوگ چلے جائیے۔ باضابطہ ہمارے حق کے لئے ہم وہاں پر بھی لڑیں گے۔ کیا ہو سکتا ہے، ہم دیکھ لیں گے۔ میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

**7.10 రా.** డా.కె.లక్ష్మణ్: మొట్టమొదటగా ముఖ్యమంత్రిగారు వివిధ అంశాలపై స్పష్టత ఇచ్చినందుకు నేను వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. నిరుద్యోగులకు సంబంధించిన అంశంపై లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని వారు హామీ ఇవ్వడమే కాకుండా, రెండు మూడు రోజులల్లో డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి దాదాపు 10వేలపైచిలుకు టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే రకంగా విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ మీద ఒక క్లారిటీ ఇచ్చారు. ఏప్రిల్ చివరి నాటికి వాటన్నింటిని క్లియర్ చేసి తర్వాత నెల నుంచి వాటిని ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తామని చెప్పారు. అది చాలా సంతోషనీయ విషయం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆన్‌లైన్ పద్ధతిగా చేస్తున్నందుకు కూడా మిమ్మల్ని అభినందిస్తున్నాను. కేంద్రప్రభుత్వం డా.బి.ఆర్.అంబేద్కర్ 125 సంవత్సరాల జయంతి ఉత్సవాలను పెద్దఎత్తున్న చేస్తున్నది. మన రాష్ట్రంలో కూడా చేయాలని కోరుతున్నాను. అలాగేనా నియోజకవర్గంలో ఉన్నటువంటి అంబేద్కర్ భవనం గురించి గతంలో నేను ప్రవీణ్‌కుమార్ గారిని కలిసి దాని గురించి విన్నవించాను. దాన్ని ఒక మల్టీఫెసిలిటీస్ కల్పించి కేరీర్ ఓరియంటెడ్ సెంటర్‌గా మారిస్తే బాగుంటుందని వారికి చెప్పడం జరిగింది. దానిపై కూడా ముఖ్యమంత్రి గారి నుంచి మంచి స్పందన వచ్చింది.

మీరు ప్రస్తావించినటువంటి హామీలు ఏవైతే ఉన్నాయో వాటిని మళ్లీ ఒకసారి పరిశీలించవలసినదిగా కోరుతున్నాను. వాటిలో రెండు మూడు విషయాలను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఎస్‌సి, ఎస్‌సి సబ్‌ప్లాన్ చట్టం వచ్చింది. వచ్చిన నిధులు ఆ వర్గాలకు ఖర్చు కావడం లేదు. ప్రభుత్వం వెంటనే రూల్స్ ఫ్రేమ్ చేయవలసిన అవసరం ఉన్నది. రూల్స్ ఫ్రేమ్ చేయడంలో జరుగుతున్న జాప్యం వలన పలు అనుమానాలు ఆ వర్గాల్లో కలుగుతున్నాయి. దయచేసి వాటిని నివృత్తి చేసే ప్రయత్నం చేయండి. మీరు చెప్పినట్లుగా టిప్రైడ్ ఎదైతే ఉన్నదో దాదాపు 40,50 మందికి ఈ మధ్యనే "డిక్కీ" సంస్థ ద్వారా దళితుల్లో ఉన్నటువంటి వారు పరిశ్రమలు స్థాపిస్తే, వారికి కూడా శిక్షణ ఇస్తుందని చెప్పారు. మీకు ఇంకొక శుభవార్త ఏమిటంటే, కేంద్రప్రభుత్వం కూడా ఇటీవల ప్రధానమంత్రి స్వయంగా డిక్కీ సంస్థ యొక్క నిర్వాహకులతో రవికుమార్ మన తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన వ్యక్తితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అనేక కార్యక్రమాలు కేంద్రప్రభుత్వం ఎస్.సి, ఎస్.టిల కోసం తీసుకుంది. ప్రధానంగా Stand of India ప్రోగ్రామ్ క్రింద రెండున్నర లక్షలు దళిత ఎంటర్‌ప్రైజెస్ కోసం తీసుకున్నారు. ప్రతి బ్యాంక్ ఇద్దరు ఎస్.సి,

ఎస్.టిలకు ఒక కోటి రూపాయల వరకు విధిగా ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ రకంగా దేశం మొత్తం లక్షా ఇరవైఅయిదు బ్యాంకులు ఈ రకంగా లబ్ధి చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానికి అనుగుణంగా టిఎస్‌ప్రైడ్‌ను కూడా లింక్‌అప్ చేస్తే అనేకుమందికి దాదాపు కోటిరూపాయలు బ్యాంకుల ద్వారా లోన్లు ఇచ్చే అవకాశం ఉన్నది. మెడికల్ అండ్ హెల్త్ విషయంలో మీరు చాలా మార్పుల గురించి ప్రస్తావించారు. గతంలో కూడా నేను ఈ మాట చెప్పాను. హైదరాబాద్‌లో అర్బన్ హెల్త్ సెంటర్లు దాదాపు 400పైచిలుకు ఉన్నాయి. వాటికి కేర్ టేకర్ ఎవ్వరూ లేరు. మెడికల్ డిపార్ట్‌మెంట్, జిహెచ్‌ఎంసి ఒక అనాథగా మారిపోయింది. కరెంటు బిల్లులు కట్టలేక అర్థాంతరంగా ఈ అర్బన్ హెల్త్ సెంటర్లు మూతపడుతున్నాయి. దయచేసి వాటిని మెడికల్ డిపార్ట్‌మెంట్ పరిధిలోకి తీసుకొని వచ్చి పూర్తి స్థాయిలో ఎక్విప్‌మెంట్ సమకుర్చాలని కోరుతున్నాను. చక్కటి డాక్టర్లు అక్కడ ఉన్నారు. అక్కడ చాలా వరకు నార్మల్ డెలివరీలు జరుగుతుంటాయి. స్లమ్స్‌లో వాళ్లకు సిజేరియన్ చేసే పరిస్థితి లేదు. ప్రభుత్వం దాన్నీ వెంటనే టేక్‌ఓవర్ చేసి దానికి కావలసిన సదుపాయాలను కల్పిస్తే బాగుంటుంది. చేనేత కార్మికులను ఈ సారి బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించినట్లు చెప్పడం జరిగింది. 2015-16లో 190కోట్లు పెడితే ఈసారి రూ.83కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. దీని ద్వారా చేనేత వర్గాలు చాలా నిరుత్సాహంగా ఉన్నారు. అసెంబ్లీ సమావేశాలల్లో కూడా ఈ విషయాన్ని వారు మీ దృష్టికి తీసుకొని వచ్చారు. దయచేసి వారికి ఏదో రకంగా ఊరట కలిగించే విధంగా బడ్జెట్‌లో ఈ యొక్క అప్రాప్రియేషన్ బిల్‌లో మీరు మార్పులు తీసుకొని వస్తారని ఆశిస్తున్నాను. మొత్తం మీద రాష్ట్రంలో బి.సి.లు 52శాతం ఉన్నారు. వాళ్లందరు కూడా బి.సి. సబ్‌ప్లాన్ గురించి పదేపదే ప్రస్తావిస్తున్నారు. గతంలో ప్రభుత్వం వైపు నుంచి దీని గురించి చాలా స్పష్టత వచ్చింది. బి.సి. సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెడుతున్నామని బి.సి.సంక్షేమ శాఖ మంత్రి ప్రకటన ఇచ్చారు. ఆ కోణంలో కూడా ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయండి. ముఖ్యమంత్రిగారు అర్చకులకు సంబంధించి జీతాలు పెంచుతామని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే విధంగా చేస్తామని చెప్పారు. ఆ విషయంలో కనీసం ఈ అప్రాప్రియేషన్ బిల్లులో పొందుపరిచే విధంగా చూడండి. అర్చకులు అభద్రతా భావంతో చాలా దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి గారు వీరి విషయంలో స్పష్టత ఇస్తే ఈ వర్గాల వారందరూ సంతృప్తి పడతారని భావిస్తూ భారతీయ జనతా పార్టీ తరఫున మీరు తీసుకున్న నిర్ణయాలకు మేము సంపూర్ణమైనటువంటి మద్దతు తెలుపుతూ, నేను అడిగిన విషయాల మీద స్పష్టత ఇవ్వవలసినదిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, నేను ఇంతకు ముందే సభకు మనవి చేశాను. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ మీద వెల్ఫేర్ కమిటీలు ఉన్నాయి. గతంలో లేవు. ఇప్పుడు కమిటీలు వేసుకుందామని సభ్యులు చెప్పింది వంద శాతం కరెక్ట్. నాకు ఆదాయ, వ్యయాల మీద స్పష్టత కూడా వచ్చింది. కాబట్టి తప్పకుండా ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ వంద శాతం ఇంప్లిమెంట్ అయ్యే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా Stand of India గురించి కేంద్రప్రభుత్వం ఏదైతే ప్రకటించిందో దాన్ని తప్పకుండా ముమ్మరంగా వినియోగం చేసుకుందాము. మన పిల్లలకు కూడా లాభం వచ్చే విధంగా చేసుకుందాము. Urban Health Centres లో కొంత గందరగోళం ఉన్నది. వాటిని కొన్ని స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్నాయి. కొన్ని ప్రభుత్వంలో కూడా ఉన్నాయి. కొన్ని జిహెచ్‌ఎంసిలో ఉన్నాయి. సిటీ శాసనసభ్యులతో ఆరోగ్య శాఖ మంత్రిగారు త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేస్తారు. దాని ప్రకారం మీరు అక్కడ నిర్ణయాలు తీసుకోండి. ఏ పద్ధతి ఉత్తమంగా ఉందంటే ఆ విధంగా సెంటర్లను బలోపేతం చేసుకుందాము. చేనేత వారి గురించి గౌరవసభ్యులు అడిగారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ అంటే ముఖ్యమంత్రి నిధి అని సభ్యులు చాలా మంది అన్నారు. It is not Chief Minister's Fund. రాష్ట్రప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి నిధి. నియోజకవర్గం అభివృద్ధి కోసం రూ.3కోట్లుతో నిధిని మనం ఏర్పాటు చేసుకున్నాము. అలాగే ప్రతి జిల్లా కలెక్టర్ దగ్గర రూ.10కోట్లు నిధిని పెట్టాము. ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా చలి ఉంటుంది. పిల్లలు చలితో వణుకుతుంటారు. చనిపోయే పరిస్థితి ఉన్నదనే వార్త వింటేనే చాలా బాధగా ఉంటుంది. జిల్లా కలెక్టర్ దగ్గర డబ్బు ఉంటే అక్కడిక్కడే నిర్ణయం తీసుకొని వారికి బెడ్‌షీట్లు కొని పెట్టి పిల్లలకు ఇబ్బంది లేకుండా కాపాడువచ్చు. ఉదాహరణకు మనం కొన్ని హాస్టళ్లను సందర్శించడానికి వెళతాము. అక్కడ వారు తినే ప్లేట్లు చాలా దయనీయంగా ఉంటాయి. వాటిని వెంటనే మార్చమని రూ.4లక్షలు పెట్టి వారందరికి ప్లేట్‌లను కొనీయవచ్చును. ఆ విధంగా ఈ సారి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌లో ప్రతి మంత్రి దగ్గర రూ.25కోట్లు పెట్టబోతున్నాము. జిల్లాలల్లో మంత్రులు పర్యటించేటప్పుడు వాళ్ల దృష్టికి ఏమి వచ్చినా అక్కడిక్కడే నిర్ణయాలు తీసుకునే ఆస్కారం ఉంటుంది. అన్ని కార్యక్రమాలు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరగాలంటే కుదరదు. సమయం కూడా దొరకదు. కలెక్టర్ల దగ్గర రూ.10లక్షలు ఉంటాయి. ప్రతి మంత్రి దగ్గర రూ.25కోట్లు

ఉంటాయి. ప్రతి ఎంఎల్ఏ దగ్గర ఏలాగో మనం మూడు కోట్లు పెట్టుకున్నాము. మనందరి యొక్క ఇన్‌ట్రవెన్షన్ ఎక్కడికక్కడ ఏ సందర్భంలో అవసరమైతే అక్కడికక్కడే పని జరగడం కోసం to avoid/ to over come the bureaucratic hurdles ఒక చిన్న పని మొదలు పెట్టాలంటే క్రింద స్థాయి అధికారి ఒక ఫైల్ మూవ్‌చేస్తే ఆ ఫైల్ జిల్లా అధికారి దగ్గరకు వెళ్లాలి, ఆ తర్వాత హెచ్‌ఓడి దగ్గరకు వెళ్లాలి. ఆ తర్వాత ప్రభుత్వానికి వచ్చి శాంక్షన్ కావాలి.

7.20 రా. అలాంటిది ఈ ప్రాసెస్ అంతా ఓవర్‌కమ్ అయి ఆన్ ది స్పాట్ డెసిషన్ తీసుకొని చేసే అవకాశం ఉండాలని ఈ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ పెట్టుకున్నాము. చేనేత కార్మికులకు సంబంధించి నాకు అవగాహన ఉంది. కరీంనగర్ పార్లమెంట్ మెంబర్‌గా ఉన్నప్పుడు చాలా మంది చేనేత కార్మికులు చనిపోతే నేను పార్టీ ఫండ్ రూ. 50 లక్షలను పూల్ మనీగా పెట్టి ఇచ్చాము. ఆ డబ్బు పని చేస్తోంది. ఆ డబ్బు ఖర్చు కాకుండానే చాలా మందిని ఆదుకుంటోంది. చేనేత కార్మికుల సమస్యకు సంబంధించి త్వరలోనే వారిని పిలిచి ఏ ఇంట్రవెన్షన్ అవసరం అవుతుందో ఆ ఇంట్రవెన్షన్‌ను మనం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి పెట్టుకుందాము. దానికి అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను.

అర్చకుల జీతాలు తప్పకుండా పెంచవలసిన అవసరం ఉంది. వారికి ఖచ్చితంగా రెగ్యులర్‌గా జీతాలు ఇవ్వాల్సిన అవసరం కూడా ఉంది. దాని మీద కూడా ప్రభుత్వం పాజిటివ్‌గా ఆలోచన చేస్తుంది.

బి.సి. సబ్ ప్లాన్ గురించి చెప్పారు. అది మాట్లాడ్డానికి బాగానే ఉంది. సబ్‌ప్లాన్ పెట్టడం ద్వారా నష్టం వస్తుందా ఏం సంగతి చూడాలి. బి.సి. వెల్ఫేర్ కమిటి ఇప్పుడు ఏర్పడింది. కాబట్టి ఆ కమిటీలో లోతుగా అధ్యయనం చేయండి. చర్చ చేయండి. ఒకవేళ అది ఉపయోగపడుతుందనుకుంటే ప్రభుత్వానికి భేషజం ఏమీ లేదు. We will go for sub-plan also in the coming year అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: స్పీకర్ సర్, ముఖ్యమంత్రిగారు చాలా విషయాలకు సంబంధించి వివరంగా చెప్పడం జరిగింది. రైతుల గురించి వారు చెప్పడానికి సమయం సరిపోలేదేమో, రైతు రుణ మాఫీ ఒకసారిగా చేయడానికి వారు బాధ్యత తీసుకొని పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని మా డిమాండ్. అదేవిధంగా 2,351 మంది రైతులు చనిపోయారు వారి పేర్లు గ్రామాల వివరాలు టేబుల్ చేశాము. వాటిని ఒకసారి ప్రభుత్వం పరిశీలించి చర్యలు తీసుకోవాలని అడిగాము. ముఖ్యమంత్రివర్యులు వాటి విషయంలో కూడా చెప్పలేదు. అదేవిధంగా కె.జి. నుంచి పి.జి. ఉచిత నిర్బంధ విద్యకు సంబంధించి అందులో భాగంగా అంగన్‌వాడి నియామకాలు మూడు సంవత్సరాల నుంచి జరగ లేదు. ఈ కే.జీ. టు పీ.జీ. కి లింకు పెట్టివాటిని చేయడం లేదు కాబట్టి, అంగన్‌వాడి నియామకాలు ఎప్పటిలోగా చేస్తారో చెప్పాలి.

వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్ ఇస్తాము, అదేవిధంగా వికలాంగులను పెళ్లి చేసుకుంటే ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాము, లక్ష రూపాయలు నగదు ఇస్తామన్నారు. వాళ్ల విషయంలో మనం మానవతా దృక్పదంతో ఆలోచించాల్సిన అవసరం ఉంది. క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్ ఇస్తామన్నాము. ఎస్.సి. ఎస్.టి. సబ్‌ప్లాన్ విషయంలో క్యారీ ఫార్వర్డ్ పెట్టాలి. అంటే నిధులు కేటాయించినప్పుడు ఖర్చు కాకపోతే రాబోయే బడ్జెట్ సంవత్సరానికి కూడా క్యారీ ఫార్వర్డ్ చేసి అది వాళ్ల కోసమే ఖర్చు పెట్టాలని గతంలో ఇదే సభలో మాట్లాడుకున్నాము. ముఖ్యమంత్రి గారు ఆ విధంగా క్యారీ ఫార్వర్డ్ చేసి ఎస్.సి. ఎస్.టి. సబ్‌ప్లాన్ ద్వారా వారి హక్కులను వారి నిధులను ఏ రకంగా కాపాడతారో మీ ద్వారా తెలియజేయాలని కోరుకుంటున్నాము.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: "రైతు రుణ మాఫీ" అది ఆల్‌రెడి ఆన్సర్డ్ క్వశ్చన్ అధ్యక్ష. I don't think there is any message to clarify that. రైతుల ఆత్మహత్యల విషయంలో ఇండియాలోనే ఎక్కడా లేని విధంగా అత్యధిక మొత్తంలో ఈ ప్రభుత్వం ఇస్తోంది. ఖచ్చితంగా ఆత్మహత్యలు చేసుకొనే కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకొంటాము. అందులో అనుమానం లేదు. మిగతా విషయాలు ఏవైతే రేవంత్ రెడ్డి గారు చెప్పారో వాటన్నిటిని కూడా ప్రభుత్వం సానుకూలంగా సానుభూతితో పరిష్కరిస్తుంది.

THE TELANGANA APPROPRIATION (NO.1) BILL, 2016 (L.A.BILL No.8 of 2016) :

MR.SPEAKER: The question is :

" That the Telangana Appropriation (No.1) Bill, 2016, be taken into consideration"

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

Clauses 2 & 3, the Schedule, Clause 1, enacting formula and long title :

MR.SPEAKER: The question is :